

2లో...



## వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయం

ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం

ప్రజలకు ఎంతో ఉపయోగం

హైదరాబాదు నుండి మెగా వైద్య శిబిరానికి వైద్యులు రావడం ప్రశంసనీయం


ఆయుర్వేద వైద్య సేవల ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి



నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 09, డిసెంబర్ 2024 16 పేజీలు

# బిల్లుల కోసం.. ఎదురు చూపులు



ఆందోళనలకు సిద్ధమవుతున్న తాజా మాజీలు

నేడు చలో అసెంబ్లీకి వెళ్ళనున్న తాజా మాజీలు

మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు

అప్పుల పాలై నష్టపోయిన తాజా మాజీ

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) :** సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తుంది . ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియగానే ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. సంవత్సర కాలంగా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ఆందోళన లు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వినతి పత్రాలు అందజేయడం మంత్రులను కలవడం జరిగిన నష్టాన్ని తెలిపి బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ డిమాండ్ చేసింది. నేటికీ బిల్లులు బకాయి పడటంతో ఎదురుచూస్తూ వచ్చారు. కానీ నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీ పెరుగుతున్నడంతో తాజా మాజీ సర్పంచులు మరింత అప్పుల పాలవుతున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 7న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సర్పంచులు ఆందోళన చేపట్టారు.

నేడు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ అసెంబ్లీలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందజేసేందుకు తాజా మాజీలు సిద్ధమయ్యారు. ఈ మేరకు సంఘం నాయకులు పిలుపునివ్వడంతో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1768 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలో 856 గ్రామపంచాయతీలు, సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 426

2 లో..



# రుణ మాఫీపై తొలగని.. నీలినీడలు

-అన్నదాతలకు తప్పని రుణమాఫీ తిప్పలు

-స్పష్టత ఇవ్వని అధికారులు

-సందిగ్ధంలో కర్షకులు

-ఖాతాల్లో జమకు నోచుకోని రుణమాఫీ నిధులు

**భువనగిరి, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే రుణమాఫీ అమలులో నెలకొన్న సందేహాలకు నివృత్తి చేసే నాధుడే కరువయ్యాడు. ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతలుగా రుణమాఫీ నిధులను విడుదల చేసినా నాలుగవ విడత నాటికి కూడా సాంకేతిక కారణాలలో నివృత్తి చేయడంలో అటు బ్యాంకర్లు, ఇటు అధికార యంత్రాంగం దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారే తప్ప సమస్యలకు పరిష్కారం చూపడం లేదు. ఇదిలా ఉండగా ... రుణమాఫీ ప్రయోజనం పొందే రైతుల వివరాలను నమోదు చేయడంలో బ్యాంకర్ల డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు చేసిన పొరపాట్ల ఫలితంగా అనేకమంది రైతులు రుణమాఫీ పథకానికి దూరం అయ్యారు. ఈ పరిస్థితి ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 27 సహకార సంఘాల్లో

2 లో..



16లో...

# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య

*భువనగిరి రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,స్థానిక శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,డి సి పి రాజేష్ చంద్ర,సంగీత నాటక అకాడమీ చైర్మన్ పర్సన్ అలేఖ్య పుంజల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# బిల్లుల కోసం ఎదురుచూపులు

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల నుండి తాజా మాజీ సర్పంచులు చలో అసెంబ్లీకి వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ప్రభుత్వము వచ్చే జనవరిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలను నిర్వహించనున్నందున ఈ లోపే ఈలోపే బకాయి వద్ద బిల్లు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. నూతన పాలకవర్గాలు ఏర్పడితే తాము చేసిన పనులకు బిల్లులు వస్తాయా అనే సందేహము తాజా మాజీల్లో ఏర్పడింది. ఈ క్రమంలో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో మంత్రులు ఎమ్మెల్యేల దృష్టికి సమస్యలను తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ ఎదురయింది. గత పది మాసాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తూ ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్ల గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టి, బిసి సర్పంచులు ఉన్న గ్రామాలలో బిల్లులు నేటికీ చెల్లించక తాజా మాజీలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పదవిలో ఉన్నప్పుడు కొందరు బలహీన వర్గాలు చెందిన సర్పంచులు రాజీనామాలు కూడా చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు, కమ్యూనిటీ హాల్స్, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. సదరు అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో నెలల తరబడి ఎదురు చూస్తున్నారు. గ్రామపంచాయతీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిల్లులు చెల్లించాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శక్తికి మించి అభివృద్ధి పనులు చేపట్టారు. గత ప్రభుత్వము అభివృద్ధి పనులు చేపట్టని సర్పంచులకు షోకాజు నోటీ సులు జారీ చేశారు. పలువురు సర్పంచులను సస్పెండ్ కూడా చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు బిల్లులు సక్రమంగా రాక తాజా మాజీ సర్పంచులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు.



## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)

**ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

ఖమ్మం విచ్చేసిన రాష్ట్ర మీడియాఅకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో జర్నలిస్టుల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. శ్రీనివాస్ రెడ్డికి టీజేఎఫ్ తరుపున పుష్ప గుచ్చం అందజేశారు. ఖమ్మం హౌసింగ్ సొసైటీ అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి మీడియా అకాడమీ పరంగా చొరవ చూపాలని కోరింది. ఖమ్మం జర్నలిస్టుల దశాబ్దాల కల సహకారం చేయాలని విజ్ఞప్తి చేసింది. సబ్బాంద్రి హౌసింగ్ సొసైటీ ముఖ్యులు ఐజేయు యూనియన్ మిత్రులతో కలిసి మీడియా అకాడమీ చైర్మన్‌కు ఖమ్మం జర్నలిస్టుల సమస్యలను టీజేఎఫ్ నాయకులు వివరించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి పూర్తి వివరాలను తెలుసుకుంటానని జర్నలిస్టుల కోసం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన అంశాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్, సాంబశివరావు, యూనియన్ ముఖ్య నాయకులు ఉదయ్ కుమార్, కృష్ణారావు, రామిశెట్టి విజేత, ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయం

**కోదాడ, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

కోదాడ వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయమని టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయుర్వేద వైద్యంలో నిపుణులైన వైద్యులు హైదరాబాద్ నుండి కోదాడకు వచ్చి పట్టణ ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ ప్రజలు వాసవి క్లబ్ సామాజిక సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని సైడ్ బెనిఫిట్స్ ఉంటాయన్నారు ఆయుర్వేద వైద్యం రోగాలను శాశ్వతంగా నివారిస్తుంది అన్నారు ఈ సందర్భంగా హైదరాబాదు నుండి వచ్చిన వైద్యులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ



కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా పెట్రోలియం డీలర్స్ సంఘ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, నాయకులు పైడిమర్రి సత్యబాబు గరినే శ్రీధర్ ఒరుగంటి పాండు, ఖదీర్, రాయపూడి వెంకటనారాయణ ,కొమరగిరి రంగారావు, పందిరి సత్యనారాయణ, వాసవి క్లబ్ బాధ్యులు పబ్బ గీత చల్లా లక్ష్మీనరసయ్య, గుడుగుంట్ల అఖిల్, బెలిదే భరత్, ఒరుగంటి నిఖిల్, వైద్యులు శ్రీజా రెడ్డి లక్ష్మీ ప్రసన్న అమృత, హరీష్ ,సుప్రీమ్, ప్రవల్లిక, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసింది తక్కువ.. చేయాల్సింది చాలా ఉంది

**అమలు చేయకుంటే ప్రజల విశ్వాసం కోల్పోతుంది**

**పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి**

**సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

**రఘునాథపాలెం డిసెంబర్ 7 ప్రభాత వార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసింది చాలా తక్కువ అని చేయవలసింది ఎంతో ఉందని ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల సంవత్సరంలోనే ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని కోల్పోతున్నారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు ఆదివారం రఘునాథపాలెం మండలం చింత గుర్తి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని రాజకీయాల అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ అలాంటి షరతులు రుణమాఫీ చేయాలని రెండు లక్షల దాటిన రైతు ని కూడా రుణమాఫీ చేయాలని అరకొర రైతుల్ని మాఫీ చేసి ప్రభుత్వం అట్టహాసంగా గొప్పలు చెప్పుకుంటూ ఉన్నారు రుణమాఫీ అవుతుందని రైతులందరూఎదురుచూస్తామన్నారు కానీ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కాలయాపన చేస్తూ ఉందని ఆయన అన్నారు రెండు విఫలమైతే రాష్ట్రాన్ని పాసిస్తున్న చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందని ఈ ప్రమాదాన్ని గుర్తించి ఎర్రజెండాలు ఏకమై ప్రజా తరుపున పోరాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ పార్టీ మండల నాయకులు షేక్ మదర్సాహెబ్ లింగన్న బోయిన నాగేశ్వరరావు ఆడెపు సంగయ్య సుధ గాని ముత్తిలింగం కవిత రామయ్య తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీలో తొలగని నీలినీడలు

(మొదటి పేజీ తరువాయి..)

నెలకొన్నది. కుటుంబాలకు సంబంధం లేని వ్యక్తుల వివరాలు సహకార సంఘాల ఆపరేటర్లు జమ చేయడంతో తొలి విడతలో మాఫీలో ప్రయోజనం పొందాల్సిన అనేకమంది రైతులు మలి విడత, మూడవ విడత, చివరికి నాలుగవ విడతలో సైతం చోటు దక్కక పోవడంతో తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. కనీసం రూ.40వేల లోపు పంట రుణాలు పొంది మాఫీ జాబితాలో అర్హులై ఉన్నా నాలుగవ విడతలో సైతం రుణమాఫీ జాబితాలో చోటు దక్కక పోవడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని సుడిగుండంలో బక్కచిక్కిన బక్కరైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వాస్తవంగా రేషన్‌కార్డులు లేని రైతు కుటుంబాలకు రుణమాఫీ నిధులు సర్దుబాటు చేయడంలో చూపిన చొరవ కొంత ఉపశమనం కలిగించినప్పటికీ కే.వై.సీ నమోదులో దొర్లిన తప్పులను బ్యాంకర్లు అప్‌డేట్ చేసినప్పటికి అర్హులైన రైతుల దరికి రుణమాఫీ నిధులు చేరిన పరిస్థితులు యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో కోకొల్లలుగా ఉన్నాయి. ప్రధానంగా మోత్కూరు, యాదగిరిగుట్ట, రామన్నపేట, భువనగిరి, ఎన్‌డీసీసీ బ్రాంచ్ పరిధిలోని అనేకమంది రైతులు అర్హులై ఉండి రుణమాఫీ పథకంలో ప్రయోజనం పొందకుండా పోయిన రైతుల సమస్యలకు నివృత్తి చేసే నాధుడే కరువయ్యారు. నవంబర్ 30న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగవ విడత రుణమాఫీ నిధులకు పచ్చజెండా ఊపినా నేటికి వారం రోజులు గడిచిపోతున్నా ఏ ఒక్క రైతు ఖాతాల్లో రుణమాఫీ నిధులు సర్దుబాటు అయినట్లు ఆనవాళ్ళు కనిపించడం లేదు. నాలుగవ విడత జిల్లాలో 11,642 మంది రైతులు రుణమాఫీ పథకంలో అర్హత సాధించినట్లు అందుకు గాను ప్రభుత్వం నుంచి రూ.110.93కోట్లు విడుదల చేస్తున్నట్లు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ నిధులు సర్దుబాటు కాకపోవడంతో నిత్యం రైతులు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనేఉన్నారు. ఇప్పటి వరకు యాదాద్రి జిల్లాలో 69,292 మంది రైతులకు సుమారుగా రూ.557కోట్లు మాఫీ జరిగింది. తొలి విడత 36,483 మంది రైతులకు గాను మిగతా 99.46కోట్లు మలివిడతలో 19,798 మంది రైతులకు గాను 193.96కోట్లు, మూడవ విడతలో 13,011 మంది రైతులకు గాను రూ.164.66 కోట్లు మాఫీ జరిగింది. సాంకేతిక కారణాలతో కాలం వెళ్లదీస్తున్నారే తప్ప అన్నదాతల కన్నీళ్ళు తుడిచే నాధుడే కరువు అవ్వడంతో రుణమాఫీ పథకంపై నీలి నీడలు తొలగడం లేదు.ఇప్పటికైనా కేవైసీ నమోదులో దొర్లిన తప్పులను సరిచేసి ప్రభుత్వం నిర్దేశించిన ఆశయాలకు అనుగుణంగా అన్నదాతల ఖాతాల్లో రుణమాఫీ నిధులను ఏ మేరకు సర్దుబాటు చేస్తారో వేచి చూడాల్సిందే.

## రామయ్య సేవలో ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న కమిషనర్‌కు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమొంటో, పట్టువస్త్రాలు, మహాలద్దూప్రసాదం,



కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవ స్థానం ఆవరణంలోని లడ్డూ, పులిహోర తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా మిథిలా స్టేడియం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును సందర్శించారు. ఆయన వెంట ఏఈ వోలు శ్రావణ్‌కుమార్,భవాని రామకృష్ణ, ఈఈ రవీంద్రరాజు, సిబ్బంది, అర్చకులు ఉన్నారు.

## విద్యతో సమాజంలో మంచి గుర్తింపు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పదకొండు మందికి సన్మానం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

:చదువుకుంటే సంస్కారవంతులు అవుతారని, విద్యతో సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని జీఈడబ్ల్యూఏ గౌరవాధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు, అధ్యక్ష, కార్యదర్శులు మారుపాకల అంజయ్య, గరిషె అంజయ్యలు అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన పదకొండు మంది యువతీ, యువకులు ఇటీవల ఉపాధ్యాయులతో పాటు లెక్చరర్, కానిస్టేబుల్, ఎంపీవో, బ్యాంకులో ఉద్యోగాలు సాధించగా వీరికి గుండ్రాంపల్లి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (జీఈడబ్ల్యూఏ) ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన, సన్మాన కార్యక్రమానికి






వారు హాజరై వివిధ ఉద్యోగాలకు ఎంపికైన బుస్సు నవీన్, గోపగోని శ్రీనివాస్, మొహమ్మద్ ఆరీఫ్, గోపగోని స్వప్న, గాదరి స్వప్న, కుంభం రజిత, గోపగోని ఉజ్వల, జమాల్ పురి రామోజీ, జిల్లా విజయలక్ష్మీ, అంబాల శివశంకర్, ఉయ్యాల ప్రవీణ్, ఉయ్యాల నందిని లను వారు ఆసంఘం సభ్యులతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపకాలను బహుకరించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గాదరి కిషన్ ఇటీవల ఉద్యోగ విరమణ చేయగా ఆయనకు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా జీఈడబ్ల్యూఏ గౌరవాధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు, అధ్యక్ష, కార్యదర్శులు మారుపాకల అంజయ్య, గరిషె అంజయ్యలు మాట్లాడుతూ గ్రామంలోని యువత అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకుని, ప్రస్తుతం పోటీ ప్రపంచంలో త్వరలో రాబోయే పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఉద్యోగాలను పొందిన యువతీ, యువకులను గ్రామంలోని యువత ఆదర్శంగా తీసుకొని, వారి సలహాలు, సూచనలు తీసుకొని పోటీ పరీక్షల్లో రాణించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సన్మానం పొందిన వారు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి పంతంగి వెంకటేశం, ఉపాధ్యక్షులు రెడపాక యాదయ్య, మొహమ్మద్ యూసూఫ్, సాంస్కృతిక కార్యదర్శి అన్నెబోయిన రమేష్, మహిళ కార్యదర్శి బుస్సు శంకరమ్మ, సలహాదారులు వీరమళ్ల శ్రీనివాస్, గోపగోని క్రిష్ణ, గోపగోని శ్రీనివాస్, మంచాల అంజయ్య, గోలి శ్రీనివాస్, దుబ్బ శివలింగం, గరిషె సాలయ్య, గ్రామస్తులు కుంభం పద్మభూషయ్య, చెరుకు రామలింగం, మొహమ్మద్ వాజీద్, బుస్సు ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగసభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు

### ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం

*చిట్యాల రూరల్, డిసెంబర్ 08, ప్రభాతవార్త*

:రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తి చేసుకున్న తరుణంలో నల్గొండలోని గంధంవారిగూడెంలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) మాజీ చైర్మన్ కాటం వెంకటేశం ధన్యవాదాలు తెలిపారు. నకిరేకల్, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాలకు చెందిన రైతులు, ప్రజలు 17 ఏళ్లుగా ఎదురుచూసిన బ్రాహ్మణవెల్లెంల



ఉదయసముద్రం ఎత్తిపోతల పథకంను ప్రజా ప్రభుత్వం ఏడాదిలోనే పూర్తి చేసి, సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించి, రైతుల, ప్రజల కలను సాకారం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉదయ సముద్రం ప్రాజెక్టును ప్రారంభించటంతో లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందుతుందన్నారు. ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవం, వ బహిరంగ సభకు భారీగా తరలి వచ్చి విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, రైత లు, ప్రజలకు ఆయన ఆదివారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

# మర్రిగూడెం లో సువర్ణపాక పుల్లయ్య వర్ధంతి వేడుకలు

*గంగారం డిసెంబర్ 08/ప్రభాతవార్త*

గంగారం మండలంలోని మర్రిగూడెం గ్రామంలో సువర్ణపక పుల్లయ్య 33వ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు పుల్లయ్య స్మారక స్థూపం దగ్గర పుల్లయ్య చిత్రపటానికి మాజీ ఎంపిపి సువర్ణపక సరోజన జగ్గారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన గిరిజనేతరులకు అండగా నిలిచి నిజంల దాడులకు ఎదురొడ్డి నిరంతరం స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట నాయకుడు కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదివాసీ యోధుడు సువర్ణపాక పుల్లయ్య చిరస్మరణీయుడని ఆదివాసీ బతుకులు బాగుపడాలని స్వయం పాలనా అధికారం ప్రత్యేక రాష్ట్రం కోసం సుదీర్ఘపోరాటాలు చేశారన్నారు. ఏజెన్సీలో నిజాం రజాకారులు ఆదివాసీలపై దాడులుచేస్తూ వారితో వెట్టిచాకిరీ చేయించుకోవడంతో పాటు మహిళలపై కొనసాగించిన అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన సువర్ణపాక పుల్లయ్య ఆశయా సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడ ఉమ్మడి మండలం మాజీ జడ్పీటీసీ సువర్ణపాక పుల్లక్క, మర్రిగూడెం మాజీ



సర్పంచ్ మద్దెల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సువర్ణపాక సమ్మారావు, గొల్లపల్లి తనీషా, సువర్ణపాక భోజరావు, కుటుంబ సభ్యులు సువర్ణపాక కాంతారావు, జగ్గారావు, దీపక్, కార్తీక్ మర్రిగూడెం దొర పటేల్ పుల్సాం శివ, సువర్ణపాక లక్ష్మీనర్సు, భోజయ్య, సువర్ణపాక నరేందర్, పుల్సాం వికాస్, గొంది వినయ్, యాప సమ్మయ్య, రాగయ్య, రమేష్, రామచందర్, పర్శక రామస్వామి, బుచ్చిరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు ఈపాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్టమస్ శుభాకాంక్షలు.

*.డిసెంబర్ 8, ప్రభాతవార్త బాలసముద్రం*

:హనుమకొండ సేయింట్ బాప్టిస్ట్ చర్చ్ లో నిర్వహిస్తున్న మహిళా క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క ) గారు, ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు, మేయర్ గుండు సుధారాణి గారు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ గారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రం ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్‌పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు జల్లె నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆ పార్టీ నాయకులు పలువురు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఓబిసి చైర్మన్ మేకల వీరన్నయాదవ్ సహకారంతో బియ్యం అందజేసారు. కార్యక్రమంలో చిట్ల రవి, కత్తెరశాల శ్రీనివాస్, బానోతు కిషన్, మాసాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

*గూడూరు, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

వెలమ సామాజిక వర్గాన్ని దుర్భాషలాడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలానికి చెందిన వెలమ సంక్షేమ సంఘం నాయకులు జలగం ప్రమోద్‌కుమార్, పిన్నింటి సుధాకర్‌రావు, మట్టపల్లి నవనీతరావులు డిమాండ్ చేసారు. ఈమేరకు వారు గూడూరులో మాట్లాడుతూ చట్టసభకు చెందిన వ్యక్తి వెలమ సామాజిక వర్గానికి చెందిన వారిని భయభ్రాంతులకు గురిచేసే విధంగా భౌతికదాడులకు పాల్పడతామని బహిరంగంగా మాట్లాడి శాంతి భద్రతలకు భంగం వాటిల్లే విధంగా, జాతి సమైక్యతను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం గర్హనీయమని అన్నారు. ఈ సమావేశంలో జలగం సంపత్‌రావు, చెవులపల్లి దేవేందర్‌రావు, తక్కళ్లపల్లి నవీన్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం

*కేసముద్రం, డిసెంబర్ 8, ప్రభాతవార్త*

మండలంలోని విలేజి కేసముద్రం ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన కాంగ్రెస్‌పార్టీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు జల్లె నరేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆ పార్టీ నాయకులు పలువురు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఓబిసి చైర్మన్ మేకల వీరన్నయాదవ్ సహకారంతో బియ్యం అందజేసారు. కార్యక్రమంలో చిట్ల రవి, కత్తెరశాల శ్రీనివాస్, బానోతు కిషన్, మాసాడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తలకిందులైన ట్రాక్టర్ కింద యువకుడు

*కొత్తగూడ డిసెంబర్ 8 ప్రభాతవార్త :*



తలకిందులై ట్రాక్టర్ కింద పడిన యువకుడు సంఘటన కోనాపురం గ్రామపంచాయతీలో ని పంట పొలంలో ట్రాక్టర్ తో దమ్ము చేస్తుండగా తిరగబడ్డ ట్రాక్టర్ డ్రైవర్ బుద్దినేని రవి కి తీవ్ర గాయాలు, తప్పిన పెను ప్రమాదం.. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిస్తున్న స్థానికులు.

## గత పాలకులు శాయంపేటలో అంబులెన్స్ ఇవ్వలేని పరిస్థితి.

*.శాయంపేట, డిసెంబర్ 8, ప్రభాతవార్త :*

ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా శాయంపేట అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాని కష్టమే నా వృత్తి నియోజకవర్గ సమస్యలే నా వ్యాపారం మట్టిలో కలిసేదాకా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు పేదవాళ్లే నా వృత్తిగా పనిచేస్తా అని అన్నారు. గత పాలకులు మిగులు రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పు చేశారు. అప్పుచేసి ఎవరికి ప్రగబెట్టారంటే దళిత గిరిజన కుటుంబాలకు మూడెకరాలు ఇస్తానని ఇవ్వలేదు ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేదు ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు నిరుద్యోగ యువతులు చనిపోయినా కూడా గత ప్రభుత్వ ముఖ్యమంత్రి పరామర్శించలేదు అని అన్నారు. కడుపు కట్టుకొని నిజాయితీగా 6 గ్యారంటీలో ఐదు అమలు చేశాం ఇంకొకటి అతి త్వరలో అమలు చేయబోతున్నాం అని అన్నారు. ఆర్థిక పరిస్థితి ఆరోగ్యకరంగా లేదు. పోయినోడు అప్పులు చేసిపోతే నెలకు 7 లక్షల కోట్లకు మిత్తి 6,500 కోట్లు మిత్తి కడుతూ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలకు ఇచ్చిన మాట కట్టుబడి నిజాయితీగా కడుపు కట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అందరం నిజాయితీగా పని చేస్తున్నామని అన్నారు. గతంలో శాయంపేట లో గోడకూలి అంబులెన్స్ ఫోన్ చేస్తే చనిపోయిన తర్వాత అంబులెన్స్ వచ్చిందని అంబులెన్స్ ఉంటే పేదవాని ప్రాణం కాపాడేది అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీగా శాయంపేట మండలం కి అంబులెన్స్ ని ఇవ్వడం జరిగిందన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపియాలని అన్నారు…………మాజీ ఎమ్మెల్యే పై విరుచుకుపడిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు……భూపాలపల్లి పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గాంధీనగర్ గుట్టను లీజుకు తీసుకుంటే ఆ లీజును క్యాన్సిల్ చేసి దళిత గిరిజన బిడ్డలకు 146 కోట్లతో హాస్టల్ భవనం కడుతున్నామన్నారు. గతంలో పెద్ద పదవి వచ్చి లబ్బర్ సింగ్….అబ్బర్ సింగ్ లెక్క బుయ్యి… బూయ్యిమని.. కార్లు వేసుకొని విప్ లుగా తిరిగారు. శాయంపేటలో అంబులెన్స్ ఇవ్వలేని వ్యక్తులు ఏం ఒరగబెట్టారు అని అడుగుతున్నా అన్నారు

## టీడీపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేయాలి

*నడిగూడెం, డిసెంబర్ 8, (ప్రభాతవార్త).*

తెలుగుదేశం పార్టీకి క్షేత్రస్థాయిలో కార్యకర్తల బలం నేటికి చెక్కుచెదరలేదని, నాయకులు తమ స్వార్థాలకు పార్టీని వీడినప్పటికీ కార్యకర్తలు మనోస్థైర్యం కోల్పోకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి వున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని కాగిత రామచంద్రాపురం, వల్లాపురం గ్రామాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక స్థాయిలో సభ్యత్వాలను నమోదు చేయించి రాష్ట్రం లోనే కోదాడ నియోజకవర్గాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కార్యకర్తలకు సూచించారు. రూ. 100 లతో క్రియాశీలక మెంబర్ షిప్ పొందినట్లైతే రెండు సంవత్సరాల పాటు రూ. 5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడె వాసు, నాగేశ్వరరావు, నర్సయ్య, గురవయ్య, జహీర్, పిచ్చయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.




## ముమ్మరంగా కాజ్ వే నిర్మాణ పనులు

*నడిగూడెం, డిసెంబర్ 8, (ప్రభాతవార్త).*

మండలంలోని వల్లాపురం గ్రామంలోని చెరువు అలుగు వద్ద గల కాజ్ వే నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కాజ్ వే శిథిలావస్థకు చేరి గుంతలు గుంతలు గా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారి వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. నిత్యం ఈ రహదారి గుండా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తాయి. రద్దీగా ఉండే రహదారిపై కాజ్వే దెబ్బ తినడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి గ్రామస్తులు సమస్యను తీసుకెళ్లగా వెంటనే నిధులు మంజూరు చేసి కాజ్ వే మరమ్మత్తు పనులు చేపట్టారు. నిర్మాణ పనులు పూర్తికాగానే ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి.



## వెదజల్లే పద్ధతికి ప్రాధాన్యత

*నడిగూడెం, డిసెంబర్ 8, (ప్రభాతవార్త).*

మండలంలో రైతులు వెదజల్లే పద్ధతికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. కూలీల కొరత తో పాటు అధిక కూలీ చెల్లించాలంటే పెట్టుబడి పెరుగుతున్న నేపథ్యంలో రైతులు విత్తనాలను వెదజల్లు తున్నారు. మండలంలోని రామాపురం, రత్నవరం, చాకిరాల, సిరిపురం, బృందావనపురం, వేణుగోపాలపురం, తదితర గ్రామాలలో రైతులు ఎక్కువ శాతం వెదజల్లే పద్ధతికి మొగ్గు చూపుతున్నారు. తక్కువ పెట్టుబడి తో ఎక్కువ దిగుబడి పొందవచ్చని రైతులు అంటున్నారు. ప్రధానంగా మండలంలో రైతులు వ్యవసాయ పనులకు ఎక్కువగా యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఇంతకుముందు మాదిరిగా గ్రామాల్లో కూలీలు దొరకటం లేదు. ఉన్నప్పటికీ ఎక్కువ కూలి అడుగుతున్నారు. దీంతో రైతులకు పెట్టుబడి పెరుగుతుంది. ఈ నేపద్యంలో విత్తనాలను వెదజల్లుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు కూడా వెదజల్లే పద్ధతి పై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఎలా విత్తనాలను వెదజల్లాలో తెలియపరుస్తున్నారు. ఈ క్రమంలో రైతులు తేలిక పద్ధతిలో వ్యవసాయ పనులను చేస్తున్నారు.



## శిలాఫలకాలకే పరిమితమైన మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*కోదాడ ,డిసెంబర్ 8 ,(ప్రభాత వార్త):*

గత ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం శిలాఫలకాలకే పరిమితమైనది తప్ప ఎక్కడ తట్టెడు మట్టి పోసి పనులు చేసింది లేదని కోదాడ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఎద్దేవా చేశారు. ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గానికి 10 ఏళ్ల ఉత్తం, ఐదేళ్లపాటు ఆయన సతీమణి పద్మావతి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. వాళ్ళ హయాంలో కోదాడ మురికి కోపంగా మారిందన్నారు. కోదాడలో సెంట్రల్ లైటింగ్ సిస్టం, రోడ్డు వైడింగ్ పనులు తన హయాంలోనే జరిగాయన్నారు. రైతులు వరి పంట వేసేటప్పుడు సన్నాలకే బోనస్ అని వ్యవసాయ శాఖ అధికారులతో ఎందుకు వెల్లడించలేదని ప్రశ్నించారు. వరి ధాన్యానికి బోనస్ పేరు మీద ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. ఆయకట్టు కింద పండిన ధాన్యాన్ని ఈ ప్రాంతంలో మిల్లర్లు ఉండబట్టి కొనుగోలు చేశారే తప్ప ప్రభుత్వం ఘనత ఏమీ లేదన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ తెచ్చింది ఎవరని, తాము మొదలుపెడితే దాన్ని ప్రారంభించుకుంటూ ముఖ్యమంత్రి మంత్రులు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు . గ్రామాల్లో అపరిశుభ్రత పెరిగిపోయింది అన్నారు. గతంలో సర్పంచులు చేసిన పనులకు బిల్లులు చెల్లించడం లేదని సర్పంచులు అడిగితే అక్రమంగా అరెస్టులు చేయిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు నయీం, మండల పార్టీ అధ్యక్షులు నర్సి రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు భట్టు శివాజీ నాయక్, అనంతుల ఆంజనేయులు, , నాగిరెడ్డి, రాంబాబు గౌడ్, రాజేష్, అప్పారావు, పూర్ణచంద్రరావు, యూత్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బూడిదంపాడులో టిడిపి సభ్యత్వ నమోదు ముమ్మరం

*రఘునాథపాలెం డిసెంబర్ 7(ప్రభాత వార్త*

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం బూడిదంపాడు గ్రామంలో ఉపసర్పంచ్ నల్లమోతు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు స్పందన లభించిందని రాష్ట్ర టిడిపి నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు శ్రీ కూరపాటి వెంకటేశ్వర్లు హాజరై జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు కల్పించిన ఈ అవకాశాన్ని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఉపయోగించుకుని వంద రూపాయల సభ్యత్వ నమోదు తో రెండు సంవత్సరాల పాటు ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని పొందాలని కోరారు ఖమ్మం పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతుందని తెలియజేశారు గ్రామాలలో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు




## రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి

*మునగాల డిసెంబర్ 8 (ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఒకరు ఒక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బారకతుగూడెం లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ద్విచక్ర వానానికి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న కందుల రాంబాబు 32 అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు హుజూర్నగర్ మండలం లో ని కరక్కాయల గూడెం గ్రామానికి చెందినవారని తెలిపారు . బొలెరో వాహనం డ్రైవర్ అతివేగం అజాగ్రత్త నడపడం తో ఈ ప్రమాదం చోటు చేసు కున్నట్లు చెప్పారు. మృతుని తల్లి కందుల లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు

## నగరంలో సిటిపోలీస్ యాక్ట్ ముందస్తు నిషేధజ్ఞలు,,

### ఏసిపి రమణమూర్తి వెల్లడి,,

*క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 8 (ప్రభాతవార్త:*

ఖమ్మం నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా సిటీ పోలీస్ యాక్ట్ నిషేధాజ్ఞలు విధించినట్లు టౌన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్వి రమణమూర్తి తెలిపారు ఈ మేరకు ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు శాంతిభద్రలు దృష్టిలో పెట్టుకొని అనుమతి లేకుండా ర్యాలీలు ఊరేగింపులు నిర్వహించరాదని పేర్కొన్నారు సభలో సమావేశాలు పోలీస్ ఆంక్షలు అమల్లో ఉన్న నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు ఎవరైనా పోలీసులు నిబంధనలు అతిక్రమించి సమావేశాలు ర్యాలీలు సభలు ఊరేగింపులు నిర్వహించిన ఎడల చట్టపరంగా సిటి పోలీసు యాక్ట్ కింద కేసులునమోదు చేస్తామని తెలిపారు

## త్రివేణి విద్యార్థులు చదువులోనే కాదు సద్గుణాలలోనూ ముందుంటారు

### త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 8 (ప్రభాత వార్త:*

త్రివేణి విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా సద్గుణాలలోనూ అందరికంటే ముందుంటారని త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అన్నారు. 202324 విద్యా సంవత్సరంలో త్రివేణి పాఠశాల నుండి 10/10 జిపిఎ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆదివారం త్రివేణి యాజమాన్యం సత్కారం చేయడం జరిగింది. త్రివేణి పాఠశాలలోని సత్తుపల్లి ఖమ్మం బ్రాంచ్ లకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ సత్కారాన్ని పొందారుఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ నిత్యం తమ యొక్క నైపుణ్యాలను పెంచుకోవడం కోసం ప్రయత్నం చేయడానికి త్రివేణి ఎల్లప్పుడూ అనుకూలమైన అవకాశాలను కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలైన విద్యార్థుల తల్లిదండ్రులు త్రివేణి పాఠశాల తమకు ఒక మైలురాయి వంటిదని త్రివేణి పాఠశాలలో చదివించడం ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ మోటివేషనల్ స్పీకర్ కార్పొరేట్ ట్రైనర్ డాక్టర్ వంగిపురపు శ్రీనాథ చార్యులు చేత 2024 25 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు పాటించాల్సి న నియమాల గురించి బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,ఖమ్మం పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ సత్తుపల్లి త్రివేణి పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



# కోరిన కోరికలు తీర్చే అమ్మ “శ్రీముత్యాలమ్మ అమ్మవారు”

**-దుమ్ముగూడెంలో వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతర తేదీలు ఖరారు**

**-ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు అంగరంగవైభవంగా అమ్మవారి జాతర**

**-శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రారంభమైన జాతర ఏర్పాట్లు**

**-9 రోజుల జాతరలో వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

కోరిక కోరికలు తీర్చే అమ్మగా దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. తరతరాలుగా వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారికి ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి 9 రోజుల పాటు ఆలయ కమిటీ, గ్రామస్తులు, భక్తుల సహకారంతో జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. రెండు సంవత్సరాలకు ఒక్కసారి మాఘమాసంలో ఈ జాతరను నిర్వహిస్తూ వస్తుంటారు. అమ్మవారి 23వ జాతరను 03.02.2025 సోమవారం నుంచి 11.02.2025 మంగళవారం వరకు జాతర నిర్వహించేందుకు గ్రామసభలో దేవాలయ కమిటీ తేదీలను ప్రకటించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎంతో పెద్ద జాతరగా దుమ్ముగూడెం శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతర ప్రసిద్ధి. రెండు సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఈ జాతరకు అమ్మవారిని దర్శించుకోవడానికి రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం తరలి వస్తుంటారు. అందుకు అనుగుణంగానే ఆలయ కమిటీ గ్రామస్తులు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తుంటారు. 9 రోజుల పాటు జాతరలో నిత్య అన్నదాన కార్యక్రమం హైలెట్‌గా నిలుస్తుంది. భక్తులు వివిధ రూపాలలో ఇచ్చిన విరాళాలతో 9 రోజుల పాటు జాతర నిర్వహణ జరుగుతుంది. శ్రీముత్యాలమ్మ అమ్మవారి మహిమలు, అనుగ్రహంపై భక్తులకు అపారమైన నమ్మకం. తమ మనస్సులోని కోరికలను అమ్మవారిని దర్శించుకున్నప్పుడు భక్తులు కోరికలను కోరుతారు. తమ కుటుంబంలోని బాధలు తొలగి అమ్మవారి అనుగ్రహం పొందామనే సంతృప్తితో మొక్కులు తీర్చుకునేందుకు జాతర సమయంలో వచ్చి అమ్మవారికి తమ మొక్కులను చెల్లించుకుంటుంటారు.

**-అమ్మవారి ప్రతిరూపాలైన గరగలు ఊరేగింపు**

---

శ్రీముత్యాలమ్మ అమ్మవారి 9 రోజుల జాతరలో అమ్మవారి ప్రతిరూపాలైన గరగల ఊరేగింపు కార్యక్రమం మూడు రోజులు జరుగుతుంది. జాతర మూడవ రోజు, 6వ రోజు, 9వ రోజు ఈ గరగలు ఊరేగింపు దుమ్ముగూడెం గ్రామంలో ఆశేష భక్తుల జనసందోహం నడుమ గ్రామ పురవీధుల్లో తిరుగుతూ భక్తులు ఇచ్చే ప్రసాదాలను స్వీకరించి అమ్మవారి గరగలకు భక్తులకు ఇచ్చే మంగళహారతులతో ఊరేగింపు కార్యక్రమాలు జరుగుతాయి. జాతర చివరి రోజున 9వ రోజు అమ్మవారి ప్రతిమలైన గరగల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు రెండు కళ్ళు సరిపోవడంటే అతిశయోక్తి కాదు. విచిత్ర వేషధారణలు,డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యాలు, వేలాది మంది భక్తులు జన సందోహాల కేరింతల నడుమ చివరి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది. ఆ ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు దుమ్ముగూడెం గ్రామం వచ్చి ఊరేగింపులో పాల్గొంటారు.

**-9 రోజులు సాంస్కృతిక కార్యక్రమాల**

ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే అమ్మవారి జాతరలో 9 రోజుల పాటు రాత్రి సమయంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులకు, కళాకారులను, భక్తులను అలరిస్తాయి. ఉమ్మడి రాష్ట్రంలో పేరు గాంచిన సినీ, నాటక రంగానికి చెందిన కళాకారులు ప్రసిద్ధిగాంచిన మ్యూజికల్ నైట్స్ ఈ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం విశేషం. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ సమయంలో దుమ్ముగూడెం గ్రామంలో ఇసుకేస్తే రాలనంత విధంగా ప్రేక్షకులు వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించడం ఎంతో అనుభూతి చెందుతుంటారు.

**-అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధి**

---


దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి దేవాలయం దినదినాభివృద్ధి చెంది రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిచెందింది. దుమ్ముగూడెం పరిసర ప్రాంత ప్రజలు భారతదేశ నలుమూలల్లో ఎక్కడ నివసిస్తున్నా జాతర నిర్వహించే సమయంలో దుమ్ముగూడెం గ్రామం వచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకుంటారు. అలాగే భక్తుల్లో కూడా శ్రీముత్యాలమ్మ అమ్మవారిపై ఎంతో విశ్వాసం, నమ్మకం, ఉండడంతో భక్తి భావంతో అమ్మవారిని దర్శించుకుని ఎంతో సంతృప్తికరంగా ఇంటికి వెళ్తుంటారు. దుమ్ముగూడెం గ్రామస్తులు భక్తుల సహకారంతో ఎంతో అభివృద్ధి గాంచిన అమ్మవారి దేవాలయం జాతరకు ముస్తాబు అవుతుంది.

**-23వ జాతరను విజయవంతం చేయండి**

---

దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీముత్యాలమ్మ అమ్మవారి 23వ జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ చుక్క గణేష్‌రెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ మొక్కుబడులను అమ్మవారికి చెల్లించి జాతర విజయవంతం అవ్వడానికి సహకరించాలని జాతరను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను ముమ్మర పరుస్తున్నట్లు వారు విజ్ఞప్తి చేశారు. జాతరకే వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.









## కమ్మ కుల సోదరులు ఐక్యంగా ఉండాలి

## -మణుగూరు కమ్మ మహాజన వనభోజన మహోత్సవంలో సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్08:*

మణుగూరు మండలం కమ్మ మహజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అర్బన్ పార్కు రథం గుట్ట వద్ద వనభోజన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు మండల కమ్మ మహాజన సంఘం నాయకులు, డీసీసీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, టెంపుల్ డ్యాన్స్ పౌండర్. ప్రముఖ నృత్య కళాకారిణి కాట్రగడ్డ హిమాన్సీ చౌదరి, మాజీ జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, ప్రముఖ వ్యాపారి దండా రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కేవీ రావు. వాసిరెడ్డి చలపతి రావులు మాట్లాడుతూ కమ్మ మహాజన సోదరులందరూ ఐక్యంగా ఉండాలని ఎవరి కష్టం వచ్చిన అండగా నిలవాలని అన్ని రంగాల్లో కమ్మ కులస్తులు రాణిస్తున్నారని ప్రతి రంగంలో ముందుండాలని వారు అన్నారు. తొలుత నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందర్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల శంకర్, వీరపనేని చెన్నకేశవులు, యలమాటి పూర్ణచందర్‌రావు, ఉడతనేని రామారావు, కందిమళ్ల నర్సింహారావు, దారపునేని హరి, తోటకూర సతీష్, మేదరమెట్ల యాదగిరి, పోశం భాస్కర్,నూకారపు రమేష్, ఈరెల్లి అచ్చయ్య, రవి, శ్రీను, రాము, మాధవి తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన ఓహో...మేఘ... మాల...

## సినీ సంగీత విభావరి

*ఖమ్మం కల్చరల్ డిసెంబర్ 8 ప్రభుత్వ వార్త:*

స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్వరసుధ మ్యూజిక్ యూనిట్“ ఖమ్మం వారి ఆధ్వర్యంలో అలరించిన ఓహో...మేఘ... మాల... సినీ సంగీత విభావరి . ముందుగా పద్మశ్రీ స్వర్గీయ ఘంటసాల వెంకటేశ్వరరావు , పద్మవిభూషణ్ ఎస్.పి బాల సుబ్రమణ్యం చిత్రపటాలకు పూలమాలు వేసి జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు . అనంతరం చిన్నారి వినూత్న మరియు వి.లాస్య లచే సినీ నృత్య ప్రదర్శన . ప్రముఖ గాయనీ , గాయకులు శ్రీమతి వి.రేవతి (సుమధుర గాయని హైద్రాబాద్ ) , శ్రీమతి డి. ప్రియాంక ప్రముఖ గాయని (ఖమ్మం) , శ్రీ మతి కీర్తన ప్రముఖ గాయని ( ఖమ్మం) ,శ్రీ కె. మాధవరావు ఎ.ఐ.ఆర్. గాయకులు (మెగా రికార్డ్స్ అఖండ నంది అవార్డు గ్రహీత) , వి.వి. రెడ్డి మెగా రికార్డ్స్ (ఐకాన్ అవార్డ్స్ గ్రహీతలు) సీనియర్ గాయకులు , డి. సత్యానందం సీనియర్ గాయకులు , యం.ఇశ్రాయేలు సీనియర్ గాయకులు , కె. జనార్ధన్ రావు సీనియర్ గాయకులు , యం.డి.జాఫర్, సీనియర్ గాయకులు , ఇసనపల్లి నగేష్ సీనియర్ గాయకులు , పిన్నెల్లి యాదగిరి సీనియర్ గాయకులు పాటలు ఆలపించారు . ఈ కార్యక్రమంలో స్వరసుధ మ్యూజిక్ యూనిట్ ఖమ్మం గౌరవ ముఖ్య సలహాదారులు పారుపల్లి సురేష్ , అధ్యక్షులు సుజనహిత శ్రీమతి డా++ వనం కృష్ణవేణి , ప్రోగ్రాం కన్వీనర్ శ్రీ కె.వి.రమణా రావు , కోశాధికారి శ్రీ పి.జె.వినయ్ కుమార్ , కార్యవర్గ సభ్యులు శ్రీ నాగ సాయి గాయకులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాత గా కళావాచస్పతి శ్రీ జి.రవీందర్ నంది అవార్డు గ్రహీత వ్యవహరించారు



## 10న ఛలో అసెంబ్లీ.

**విద్యా కమిటీ సమస్యలపై పి డి ఎస్ యు ఆందోళన బాట**

*ఖమ్మం విద్యా విభాగం డిసెంబర్ 8 ప్రభాతవార్త :*

విద్యారంగంపై సరైన పర్యవేక్షణ చేయని ముఖ్యమంత్రి తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ డిమాండ్ చేశారు.ఖమ్మంలో పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ పోస్టర్ ఆవిష్కరణ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏడాది కాలంలో విద్యారంగం బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయటానికి నిరసనగా డిసెంబర్ 10న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని, కనీసం బాధిత విద్యార్థులను పరామర్శించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు నాసిరకమైన భోజనం వడ్డిస్తున్నా పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా విడుదల చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచారు కానీ ఆరు నెలలుగా బకాయిలను విడుదల చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్,వెంకటేష్ నాయకులు పృథ్వి, శ్రీను నరేందర్,ప్రసాద్,స్టాలిన్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ కార్మికులకు జీతాలు రాక వెతలు

## అర్ధాకలితో అలమటిస్తున్న కార్మికులు

## జీతాలు అడిగితే కార్మికులను బెదిరిస్తున్న కాంట్రాక్టర్!



**సత్తుపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త**

అసలే చదువు సంధ్య లేని నిరక్ష్యరాసులు ఆపై వారి అవసరాలను ఆసరాగా చేసుకుని నెలలు తరబడి వారితో వెట్టి చాకిరి చేయించుకొని జీతభత్యాలు ఇవ్వకుండా వెన్నుపోటు పొడుస్తున్న కాంట్రాక్టర్ తీరు వెలుగు చూసింది. ప్రభుత్వ వైద్యశాలలో శానిటేషన్ కార్మికులను పనులు చేయించడానికి ప్రభుత్వం ఓ ప్రైవేటు ఏజెన్సీ ద్వారా పనులు కల్పిస్తుంది. ఈ ప్రైవేటు ఏజెంట్లు( కాంట్రాక్టర్) హాస్పటల్లో శానిటైజర్సు పేషెంట్స్ కేరు సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ జీవో 31 ప్రకారం నెలకు రూ 15,600 లు చెల్లించాల్సి ఉంది. కానీ ఇక్కడ పని చేసే నిరక్షరాస్యులైన కార్మికులకుకాంట్రాక్టర్ నెలకి రూ 10,500 లు మాత్రమే ఇస్తూ మిగతా డబ్బులు మీ పేరుతో ప్రావిడెంట్ ఫండ్,( పిఎఫ్) ఈఎస్ఐ, కట్ అవుతుందని నిరుపేద కార్మికులకు మాయమాటలు చెబుతూ కాంట్రాక్టర్ కార్మికుల పొట్టలు కొడుతున్నాడని బాధిత కార్మికుల నుండి ఆరోపణలు వస్తున్నాయి.ఇచ్చే అతి తక్కువ వేతనం సైతం కాంట్రాక్టర్ 5 నెలలుగా ఇవ్వటం లేదని జీతాలు అడిగినా కార్మికులను కాంట్రాక్టర్ బెదిరిస్తున్నాడని శానిటేషన్ కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మూడు హాస్పిటల్స్ లో 61 మంది కార్మికులు :**

సత్తుపల్లి నియోజకవర్గంలో మూడు ప్రభుత్వ వైద్యశాలల్లో పారిశుధ్ధ్య కార్మికులు 61 మందిని కాంట్రాక్టు పద్ధతిలో అతి తక్కువ వేతనంతో కాంట్రాక్టర్ నియమించుకున్నారు. సత్తుపల్లి వైద్య విధాన పరిషత్ లో 23 మంది, పెనుబల్లి వైద్యశాలలో 24 మంది, కల్లూరు వైద్యశాలలో 14 మంది, చొప్పున మొత్తం 61 మంది పై హాస్పిటల్స్ లో ఎట్టి చాకిరీ చేయించుకుంటూ వారికి సకాలంలో జీతాలు ఇవ్వకుండా కాంట్రాక్టర్ ఇబ్బంది పెడుతుండటంతో కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఎవరు అడిగేవారు లేక పోయేసరికి కాంట్రాక్టర్ ఇస్తాను సారంగా ఆడిందట పాడింది పాటగావ్యవహరిస్తున్నాడని దీనికి ఉదాహరణ జిల్లా కేంద్రమైన ఖమ్మం హాస్పిటల్ లో పనిచేసే కార్మికులకు నెలకు రూ 12,093 రూపాయలు ఇస్తుంటే పై మూడు హాస్పిటల్స్ లో మాత్రం కాంట్రాక్టర్ కేవలం రూ10,500 లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాడు. ఎదురు తిరిగి అడిగిన వారిని కాంట్రాక్టర్ బెదిరి రింపులకు గురి చేస్తున్నాడనికార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఇచ్చే అతి తక్కువ వేతనం సైతం నెల నెల ఇవ్వకుండా జాప్యం చేస్తున్నాడని జులై నెల నుండి నవంబర్ నెల వరకు ఐదు నెలలు బకాయి ఉందని జీతాలు రాకపోయేసరికి ఈ నిరుపేద కుటుంబాలు పిల్ల జల్లతో కడుపునిండా తిండి లేక అర్ధాకలతో అలమటిస్తున్నారు. జీతాల గురించి కాంట్రాక్టర్ ని అడిగితే బెదిరింపులు గురి చేస్తున్నాడు తప్ప మా సమస్యల గురించి పట్టించుకోవటం లేదని శానిటేషన్ కార్మికులు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టు తీరు మార్చుకొని ఐదు నెలలు బకాయిలు సకాలంలో చెల్లించాలని లేనియెడల ఆందోళన చేయటానికి సిద్ధమవుతున్నట్లు శానిటేషన్ కార్మికులు హెచ్చరిస్తున్నారు. మరిన్ని వివరాలు రేపటి పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.

**వైద్యుల వివరణ :**

శానిటేషన్ కార్మికులకు రావలసిన ఐదు నెలల బకాయిల గురించి సత్తుపల్లి పెనుబల్లి సూపరిండెంట్స్ డాక్టరు వెంకటేశ్వర్లు డాక్టరు కిరణ్ దృష్టికి ప్రభాత వార్త తీసుకెళ్లగా కార్మికులకు బకాయిలు రావాల్సింది వాస్తవమేనని వారికి జీతాలు ఇచ్చేది ఓ ప్రైవేటు ఏజెన్సీ కాంట్రాక్టర్ అని వారన్నారు



## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)

**ఖమ్మం, ఆగస్టు 8, ప్రభాతవార్త:**

ఖమ్మం విచ్చేసిన రాష్ట్ర మీడియాఅకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని ఆదివారం టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ నేతృత్వంలో జర్నలిస్టుల బృందం మర్యాద పూర్వకంగా కలిసింది. శ్రీనివాస్ రెడ్డికి టీజేఎఫ్ తరుపున పుష్ప గుచ్ఛం అందజేశారు. ఖమ్మం హౌసింగ్ సొసైటీ అంశాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి మీడియా అకాడమీ పరంగా చొరవ చూపాలని కోరింది. ఖమ్మం జర్నలిస్టుల దశాబ్దాల కల సహకారం చేయాలని విజ్ఞప్తి చేసింది. స్తబాంధ్రి హౌసింగ్ సొసైటీ ముఖ్యులు ఐజేయు యూనియన్ మిత్రులతో కలిసి మీడియా ఆకాడమీ చైర్మన్‌కు ఖమ్మం జర్నలిస్టుల సమస్యలను టీజేఎఫ్ నాయకులు వివరించారు. సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్‌రెడ్డి పూర్తి వివరాలను తెలుసుకుంటానని జర్నలిస్టుల కోసం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన అంశాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, కార్యదర్శి చిర్రా రవి, ఉపాధ్యక్షులు బి.శ్రీనివాస్, సాంబశివరావు, యూనియన్ ముఖ్య నాయకులు ఉదయ్ కుమార్, కృష్ణారావు, రామిశెట్టి విజేత, ఉపేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసింది తక్కువ.. చేయాల్సింది చాలా ఉంది

### అమలు చేయకుంటే ప్రజల విశ్వాసం కోల్పోతుంది

### పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

### సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**రఘునాథపాలెం డిసెంబర్ 7 ప్రభాత వార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు చేసింది చాలా తక్కువ అని చేయవలసింది ఎంతో ఉందని ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్ల సంవత్సరంలోనే ప్రజల్లో కాంగ్రెస్ పట్ల విశ్వాసాన్ని కోల్పోతున్నారని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు ఆదివారం రఘునాథపాలెం మండలం చింత గుర్తి గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని రాజకీయాల అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ అలాంటి షరతులు రుణమాఫీ చేయాలని రెండు లక్షల దాటిన రైతు ని కూడా రుణమాఫీ చేయాలని అరకొర రైతుల్ని మాఫీ చేసి ప్రభుత్వం అట్టహాసంగా గొప్పలు చెప్పుకుంటూ ఉన్నారు రుణమాఫీ అవుతుందని రైతులందరూఎదురుచూస్తామన్నారు కానీ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో కాలయాపన చేస్తా ఉందని ఆయన అన్నారు రెండు విఫలమైతే రాష్ట్రాన్ని పాసిస్తున్న చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందని ఈ ప్రమాదాన్ని గుర్తించి ఎర్రజెండాలు ఏకమై ప్రజా తరుపున పోరాడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు ఆవుల అశోక్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రఘునాథపాలెం మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్ పార్టీ మండల నాయకులు షేక్ మదర్సాహెబ్ లింగన్న బోయిన నాగేశ్వరరావు ఆడెపు సంగయ్య సుధ గాని ముత్తిలింగం కవిత రామయ్య తదితరులు పాల్గొన్నారు



## రామయ్య సేవలో ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న కమీషనర్‌కు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం దేవ స్థానం ఆవరణంలోని లడ్డూ, పులిహోర తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా మిథిలా స్టేడియం ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్డును సందర్శించారు. ఆయన వెంట ఏఈఈ వోలు శ్రావణ్‌కుమార్,భవాని రామకృష్ణ, ఈఈ రవీంద్రరాజు, సిబ్బంది, అర్చకులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఐక్యతను చాటాలి



### ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు

### స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**ఖమ్మం డిసెంబర్ 8, ప్రభాతవార్త**

ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియం లో స్తంభాద్రి ప్రీమియర్ లీగ్ 6 క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్తంభాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ కుసుమరాజు రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కే నారాయణ రావు మాట్లాడుతూ.. ఖమ్మం నగరం లోని ప్రయివేటు హాస్పిటల్ స్టాఫ్ అందరిని ఐక్యం చేసే పనిలో భాగంగా నిర్వహిస్తున్న క్రీడలు ఖమ్మం వైద్య రంగానికి మంచి పరిణామమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత ఐక్యత తో పనిచేసేందుకు స్తంబాద్రి మెడికల్ అసోసియేషన్ కు ఖమ్మం ఐఎంఏ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. స్తంబాద్రి మెడికల్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. కుసుమరాజు రవి కుమార్ మాట్లాడుతూ ప్రయివేట్ హాస్పిటల్ లో పనిచేసే ప్రతి ఉద్యోగి ఆయమ్మ నుండి మొదలుకుని మేనేజర్ స్థాయి ఉద్యోగి వరకు ఐక్యమత్యమే లక్ష్యంగా ఈ అసోసియేషన్ ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ డాక్టర్ జగదీష్ , డాక్టర్ కూరపాటి ప్రదీప్ ,డాక్టర్ ఎం జీవి ప్రవీణ్ , డాక్టర్ ఆర్ రవి కుమార్ , డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ నందనందన్ , డాక్టర్ గోపగాని సురేందర్ , డాక్టర్ రాజ్ కుమార్ , ఖమ్మం నగరంలోని ప్రముఖ డాక్టర్లు, స్తంబాద్రి మెడికల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జాగర్లమూడి ప్రసాద్ , విష్ణు,నరేష్, గౌస్ పాషా, సాధిక్, హమీద్, అర్కా వెంకట్, వీర కుమార్, వెంకట్, శ్రావణ్, నరేష్,సుధీర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ఆకేరు ఆనకట్ట ధ్వంసం



చిన్నగూడూరు,డిసెంబర్8,(ప్రభాతవార్త)

గత ఆగస్టు నెలలో కనీవిని ఎరుగని అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో ఎన్నడూ లేనివిధంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు తెగిన చెరువులు, కుంటల వలన ఆకేరు వాగుకు ఎన్నడూ లేని విధంగా భారీ వరద సంభవించడంతో రైతుల పొలాలు నీట మునుగడమే కాకుండా వందల ఎకరాల సాగుభూమి సాకుకు పనికిరాకుండా కొట్టుకపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

**-ధ్వంసమైన ఆనకట్ట:** మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా కురిసిన అతి భారీ వర్షాలకు జిల్లాలో తెగిన చెరువుల వలన మండలకేంద్రంలోని ఆకేరువాగుపై నిర్మించబడిన ఆనకట్ట తీవ్రంగా దెబ్బతిన్నది. దీని కింద వందల ఎకరాల సాగుభూమి సాగుకోసం అప్పటి ప్రభుత్వాలు ముందుచూపుతో ఇరువైపులా కాలువలతో నిర్మించడం జరిగిందనన్నారు. ఆనకట్టు తన రూపాన్ని కల్పోయింది. పంటపొలాలకు నిరందించడానికి ఆకేరువాగుకు ఉన్న ప్రధాన కుడికాలువ వరద ఉధృతికి గండిపడి నీరు మొత్తం వెల్లిపోతుంది. కాలమై కరువైనట్లు కొన్నిరోజుల్లో ఆ గండి పూడ్చకపోతే నీరుమొత్తం వెల్లిపోయి ఏడాని రూపం దర్శనమిస్తుందన్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి మరల్చి పునర్నిర్మాణం చేయాలని రైతులు కోరారు. వంతెన రహదారి మార్గం పూర్తిగా కొట్టుకపోయి ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుందన్నారు.

**అతివృష్టికి అతలాకుతలం ఆరునే అందాలు** :ఒకప్పుడు ఆకేరుచుట్టూ ఉన్న ప్రకృతి అందాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకునేవి. చుట్టూ పచ్చదనం, మరోవైపు వంతెనపై నుండి నీరు జల పొరడం, అటుపక్కనే ఉన్న గంగామాత దేవాలయం ఉన్నాయి.

**పూర్తిగా ధ్వంసమైన గంగమ్మ ఆలయం :** ఆకేరువాగు ఒడ్డున ఉన్న కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం గంగమ్మతల్లి. పిల్లలు లేని వారికి సంతాన సౌభాగ్యాన్ని కలిగించే ఆలయం భారీ వరదలకు పూర్తిగా ధ్వంసమైంది. ఒకప్పుడు రైతులు వర్షాకాలంలో తమ పొలాల్లో పనులు మొదలు పెట్టేటప్పుడు తల్లికి ముడుపు చెల్లించి కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**ఆదివారం వచ్చిందంటే జాతర సంబరాలు :** కొరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం అడగగానే వరమిచ్చే గంగమ్మతల్లి దేవాలయం భారీగా వచ్చిన వరదలకు పూర్తిగా ధ్వంసమైంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పట్టించుకొని మరల గంగమ్మ ఆలయం పునర్నిర్మించి పూర్వ వైభవం తీసుకరావాలని గంగమ్మతల్లిని భక్తులు పూజించారు.

# మృతురాలుకు ఘన నివాళ్ళు

నెల్లికుదురు,డిసెంబర్ 8, (ప్రభాతవార్త)

మండలంలోని కాచికల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శోభ మరణం తీరనిలోటని డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి విచారం వ్యక్తం చేశారు.కాగ మృతురాలు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు .ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...చిన్నతనంలో శోభ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందటం బాదాకరమన్నారు. కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపి,కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ స్థానిక నాయకులు ఇట్టె దేవేందర్‌రెడ్డి,పాశం వీరయ్య,పెరుమాండ్ల మురళి,ప్రణయ్,యాదగిరి,అశోక్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయికి ఖోఖో,కబడ్డీ జట్ల ఎంపిక

ఇనుగుర్తి,డిసెంబర్ 8, (ప్రభాతవార్త)

ప్రజాపాలన విజయోత్సవాల్లో బాగంగా మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో నిర్వహించిన సిఎం కప్ పోటీలలో కబడ్డీ,వాలిబాల్‌లో మండల స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆదివారం పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న అభినందించిన జిల్లా,రాష్ట్రస్థాయిల్లో రాణించాలని,క్రీడా విద్యార్థులకు తనస్వంతఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో జి వెంకన్న,పిడి తాళ్ళ ప్రణయ్,సీనియర్ క్రీడాకారులు కావటి రవి,కూటి కంటి కిరణ్,మల్లంపల్లి అనీల్ కుమార్,ప్రణయ్.వీరరాజు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోప దుగ్గొండి మండల కమిటీ ఎన్నిక



దుగ్గొండి, డిసెంబర్ 8, ప్రభాతవార్త

దుగ్గొండి మండల మోప అధ్యక్షుడిగా ఒరుగంటి తిరుపతి ముదిరాజ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండలంలోని గిర్నిబావిలో ఆదివారం మోప పిజి ముదిరాజ్ సమావేశం జరిగింది.ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్, ఉపాధ్యక్షులు గంగబోయిన నీరంజన్, ఒరుగంటి అశోక్, సంయుక్త కార్యదర్శులుగా మేక నవీన్, పొన్నం రాజు, కోశాధికారి దండు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు మేదరి నవీన్, దండు అఖిల్, బొల్ల రమేష్, కొమురయ్య, బోనగిరి రాజు, కుమార్ ముదిరాజ్‌లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మోప వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం రిజర్వేషన్ సాధన కోసం కృషి చేయాలన్నారు.మండలంలోని అన్ని



గ్రామాల్లో కమిటీ వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఎలబోయిన రాజు, మేక రాజు, ఒరుగంటి రమేష్, వంశీ, రాసమల్ల సుధాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

# పోరుబాట మరువని యువనేత

**-తండ్రి నడిచిన బాటలోనే తన పయనం**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా ఎన్నికైన గ్యానం వాసు**

వెంకటాపురం అర్బన్, ప్రభాతవార్త :

1996 సంవత్సరంలో విద్యార్థిగా ఎస్ఎఫ్ఐ జెండా పట్టి పోరుబాటలో అడుగుపెట్టిన గ్యానం వాసు ప్రస్తుతం సిపిఎం పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా, వెంకటాపురం మండల కార్యదర్శిగా బాధ్యతల్లోకి వచ్చాడు. ఉమ్మడి భద్రాచలం డివిజన్ నాయకుడిగా వెంకటాపురం మండలం సీపీఎం పార్టీ అభివృద్ధి కి జీవితాంతం కృషి చేసిన అమరజీవి గ్యానం. సారయ్య కుమారుడు గ్యానం వాసు. ఒకనాడు వారి ఇల్లు పార్టీ నాయకులు ప్రజల రాకపోకలతో కలకలలాడేది. ఇంటికి వచ్చే పార్టీ నాయకులు, ప్రజలతో ఆ ఇంట్లో నిత్యం పోరాటాలు ఆందోళనలు ప్రజా సమస్యలపై చర్చలు సాగుతుండేవి. అలాంటి సమయంలో విద్యార్థిగా ఉన్న వాసు పై సిపిఎం పార్టీ ప్రభావం, పోరాటాల ముద్ర గట్టిగానే పడింది విద్యార్థుల సమస్యలపై పోరాడే ఎస్ఎఫ్ఐ నాయకుల సైతం సారయ్య ఇంటికి వచ్చి పోయేవారు. ఆ సందర్భంలోనే వాసుకి ఎస్ఎఫ్ఐ నాయకులతో పరిచయాలు ఏర్పడ్డాయి. ఆ పరిచయాలు వాసుని ఎస్ఎఫ్ఐ సంఘానికి వెంకటాపురం మండల నాయకుడిని చేసి అనేక పోరాటాలకు విద్యార్థి పోరాటాలకు నాయకత్వం వహించేలా చేసింది. పుస్తకాల సమస్య, టీచర్ల కొరత, హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వెంకటాపురం వాజేడు మండలాలలో జరిగిన విద్యార్థి ఉద్యమాలకు వాసు నాయకత్వం వహించాడు. ఆనాడు ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన్ నాయకత్వంతో సమన్వయంతో పని చేశాడు. అలా ఎస్ఎఫ్ఐ భద్రాచలం డివిజన కమిటీ సభ్యునిగా 1997, 1998లో ఎన్నికయ్యాడు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్న వాసుకి 2000 సంవత్సరంలో సిపిఎం లో సభ్యత్వం లభించింది. ఆనాటి నుండి సిపిఎం పార్టీ రాజకీయ విధానానికి కట్టుబడి ఎర్ర జెండా పోరాటాలను విజయవంతం చేయడంలో క్రియాశీలకంగా పనిచేస్తున్నాడు. వెంకటాపురం మండలంలో యాకన్న గూడెం నుండి బర్లగూడెం వరకు మండలంలోని ప్రతి ఊరిలో అందరికీ తెలిసిన నేతగా ప్రజల మనిషిగా పనిచేసిన అమరజీవి గ్యానం సారయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ పోరుబాటలో ముందుకు సాగుతున్నాడు. వాజేడు మండలంలో2003 సంవత్సరంలో ప్రజాశక్తి దినపత్రిక విలేఖరిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై పలు వార్తలు రాశారు. పోరాటాలకు అండగా నిలిచారు. 2006వ సంవత్సరంలో సిపిఎం వెంకటాపురం మండల కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. అమరజీవి గుర్రం వెంకటేశ్వర్లు నాయకత్వంలో మండలంలో జరిగిన వ్యవసాయ కూలీ పోరాటాలు జయప్రదం చేయడంలో ముఖ్య భూమిక పోషించాడు 2007 స్థానిక సంస్థల ఎన్నికల్లో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయతీలో సిపిఎం పార్టీ తరఫున వార్డు మెంబర్ గా ఎన్నికై ఐదు సంవత్సరాల పాటు పంచాయతీ ఉప సర్పంచ్ గా 11 నెలల పాటు సర్పంచ్ గా పనిచేసే మేజర్ పంచాయతీలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. 2013లో డివైఎఫ్ఐ మండల నాయకుడిగా పని చేశారు. ఆ తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో కూలి రేట్ల పెంపు ఉద్యమం, పోడు భూముల సమస్య, ఇంటి స్థలాల ఉద్యమాలకు నాయకత్వం వహించాడు. 32 గ్రామాలలో 11 రోజులపాటు కూలీల చేత సమ్మె చేయించాడు ఆ సమయంలో ధనిక రైతులు, ఆనాటి అధికార పార్టీ నాయకుల బెదిరింపులను లెక్కచేయకుండా సమ్మెకు నాయకత్వం వహించి రోజుకి 150 రూపాయలు కూలి పెంచడం జరిగింది. 2014 సంవత్సరంలో సిపిఎం భద్రాచలం డివిజన్ మహాసభలు వెంకటాపురంలో జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన భారీ ప్రదర్శన, బహిరంగ సభను విజయవంతం చేయడంలో వాసు క్రియాశీలక పాత్ర నిర్వహించాడు. 2014



సంవత్సరంలో సిపిఎం భద్రాచలం డివిజన్ కమిటీ సభ్యుడుగా ఎన్నికై డివిజన్ కమిటీలు రద్దు అయ్యే వరకు ఆ బాధ్యతలలో కొనసాగారు. జిల్లాల విభజన నేపథ్యంలో వెంకటాపురం మండలం మొదట భూపాలపల్లి జిల్లాలో ఆ తరువాత ములుగు జిల్లాలో కలవడంతో ప్రస్తుతం ములుగు జిల్లా సిపిఎం పార్టీలో కార్యదర్శి వర్గ సభ్యుడిగా పనిచేస్తున్నారు. భూపాలపల్లి జిల్లా మహాసభలు 2016లో వెంకటాపురంలో విజయవంతంగా నిర్వహించడంలో ముఖ్యపాత్ర పోషించాడు. 2022 సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై 31 గ్రామాలలో 19 రోజులపాటు కూలిపోరాటం సమ్మె చేయించి 200 రూపాయలు ఉన్న కూలిని 300 రూపాయల వరకు కూలీ రేట్లు పెంచడంలో కీలకంగా వ్యవహరించాడు. నాగారంలో వారం రోజులపాటు కూలీల చేత సమ్మె చేయించి 180 రూపాయలు ఉన్న కూలిని 250 రూపాయల వరకు పెంచడంలో ముఖ్యపాత్ర పోషించాడు. కార్మిక వర్గ పక్షపాతిగా వ్యవసాయ కూలీలు, పేద రైతులు, వివిధ రంగాల కార్మిక ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచాడు 2004 సంవత్సరంలో సున్నం రాజయ్య ఎమ్మెల్యేగా, డాక్టర్ మీడియా బాబురావు ఎంపీగా గెలిపించడంలోను 2009, 2014, 2019,2023 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పని చేశాడు, నమ్మిన సిపిఎం సిద్ధాంతం కోసం తండ్రి నడిచిన పోరుబాటలో కొనసాగుతున్న వాసుకి విద్యార్థి దశ నుండి నేటి వరకు పోరాటాలలో తాను నిర్వహించిన పాత్రను గుర్తించిన సిపిఎం పార్టీ ప్రజా పోరాటాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా, ములుగు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా బాధ్యతలు అప్పగించింది. భద్రాచలం డివిజన్ అమరవీరుల స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని వాసు చెప్పున్నాడు. యువనేత సారథ్యంలో ఉద్యమాలు ఉధృతంగా సాగాలని పలువురు ప్రజాసంఘాలు, పార్టీ శ్రేణులు, ప్రజలు ఆశిస్తున్నారు.

# ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి

భూపాలపల్లి టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెరుగుతున్న రద్దీ దృష్ట్యా ఆర్టీసీ బస్సులు పెంచాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు. ఆదివారం సుమారు గంటసేపు బస్సులు లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు. హనుమకొండకు మరియు గోదావరిఖని మంచిర్యాలకు తగినన్ని బస్సులు లేక ఇబ్బందులకు గురవుతున్నామని బస్సుల్లో ప్రయాణికులు నిల్చోని సుమారు రెండు గంటలపాటు వారి ప్రయాణ గమ్యస్థానానికి చేరుకోవాల్సి వస్తుందని ఆర్టీసీ యాజమాన్యం స్పందించి భూపాల్ పల్లి జిల్లా కేంద్రం నుండి బస్సులు మరిన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## 24గంటల్లో చోరి కేసును ఛేధించిన మిర్యాలగూడ పోలీసులు

**-పంచలోహ విగ్రహాలు స్వాధీనం..నిందితుడు అరెస్ట్: రిమాండ్**
**-వివరాలు వెల్లడించిన మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు**
**-సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు వేగవంతం..**



*మిర్యాలగూడ, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

అధునిక సాంకేతికతను వినియోగించుకొని 24 గంటల్లో చోరి నిందితుడిని పట్టుకున్నారు. మిర్యాలగూడ రూరల్ పోలీసులు.పోలీస్ సబ్‌డివిజన్ కార్యాలయంలో అదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుడి వివరాల మిర్యాలగూడ డిఎస్‌పి కె. వెల్లడించారు.



ఈనెల 6న అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణ శివారు గణేష్ నగర్‌లో నిపార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో గర్భగుడి గ్రిల్స్ తాళం పగలగొట్టి గుర్తు తెలియని దుండగుడు ఉత్సవ మూర్తులైనపార్వతి శంకరుడు చండీఈశ్వరుడి పంచలోహ విగ్రహాలు, శఠగోపం, రెండు బంగారు పుస్తెలు దొంగిలించకపోయాడు.గమనించిన అలయ పూజారి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసును ఛాలెంజింగ్‌గా తీసుకున్న ఎస్‌ఐ పిల్లి లోకేష్, సిఐ కె.వీరబాబుఅధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. సమీపంలో ఉన్న సీసీటీవి పుటేజ్‌లను పరిశీలించి దొంగను గుర్తించి అదివారం తెల్లవారుజామునమిర్యాలగూడ మండలం అలగడప టోల్‌గేట్ వద్ద నిందితుడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రాజీవ్‌కాలనీకి చెందిన బీబాద్ల మంజీత్‌సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి అత్తగారిళ్ళు మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీనగర్ కావడంతో తరచూ వచ్చిపోతూ పట్టణంలోపలు చోట్ల దొంగతనాలకు పాల్పడుతున్నాడని గుర్తించారు. అగస్టు నెలలో మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామ శివారులోగల పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయంలో తాళాలు పగలగొట్టి అమ్మవారి పట్టు వస్త్రాలు దొంగిలించకపోయాడు. దొంగిలించిన సొత్తును నెంబర్ లేని టివిఎస్ ఎక్సెల్ వాహనంపై ఖమ్మం తరలించేందుకు ప్రయత్నిస్తుండగా చాకచక్యంగా పోలీసులు పట్టుకున్నారు.అతని వద్ద సొత్తు రికవరీ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో కేసు మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మకాలనీలో ఈనెల 4న బొమ్మకంటి రామ్‌కుమార్ ఇంట్లో రూ.1.80లక్షల నగదు చోరికి గురికావడంతోతీ కేసులో పట్టణానికి చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రూ.1.79లక్షల నగదు రికవరీ చేసినట్లు తెలిపారు. రెండు కేసుల్లోచాకచక్యంగా వ్యవహరించి నిందితుల్ని పట్టుకున్న మిర్యాలగూడ రూరల్ సిఐ కె.వీరబాబు, ఒన్‌టౌన్ సిఐ కె.కరుణాకర్, ఎస్‌ఐలు పిల్లి లోకేష్, సుధీర్‌కుమార్, ఎఎస్‌ఐ రాములునాయక్, కానిస్టేబుళ్లు సైదానాయక్, శంకర్, శ్రీనివాస్, రవికుమార్‌లను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. నవంబర్ 08 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ నరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు ఆదివారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభాచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మామపై చెప్పులతో కోడలు దాడి..



*వేములపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

వీల్‌చైర్‌లో నిస్సహాయస్థితిలో ఉన్నటువంటి మామపై కోడలు చెప్పుతో..చేతులతో దాడి చేసిన అమానవీయ ఘటననల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెంలో అదివారం వెలుగు చూసింది. గత నెల 20న జరిగిన దాడి దృశ్యాలు అదివా రంసోషల్‌మీడియా గ్రూపుల్లో వైరల్‌గా మారాయి. కోడలు చేసిన దాడి తీరుపై నెటిజన్లు, స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.స్థానికులు బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందినగగ్గినేపల్లి బుచ్చిరెడ్డి. అనసూర్య దంపతులకు ఇద్దరు కుమారులు. కాగా వారిలో పెద్ద కొడుకు శ్రీనివాస్‌రెడ్డి, ద్వితీయ కుమారుడు శేఖర్‌రెడ్డి.అయితే బుచ్చిరెడ్డికి 2016లో యాక్సిడెంట్ కాగా వీల్‌చైర్‌కే పరిమితమయ్యాడు. ఈ క్రమంలో 2022లో అనసూర్యకు హార్ట్ అపరేషన్ జరిగినట్లు చెప్పారు. అయితే అనసూర్యకు హార్ట్ అపరేషన్..బుచ్చిరెడ్డికి కాలు బాలేకపోవడంతో..ఎవరు పోషించాలన్న విషయమై పెద్ద మనుషుల వద్దకు పంచాయతీ చేరింది. వృద్ధ దంపతులను ఇద్దరు కుమారులు చెరొక నెల పోషించాలని పెద్దమనుషులు నిర్ణయించారు. పెద్దమనుషులనిర్ణయం సక్రమంగా అమలు కాకపోవడంతో చిన్న కొడుకు వద్దే ఉంటున్నట్లు వృద్ధ దంపతులు తెలిపారు. తమకు అరోగ్యపరమైన సమస్యలువచ్చినప్పుడు చిన్న కొడుకు కుటుంబమే వైద్యం చేయిస్తున్నట్లు చెప్పారు. తమను పెద్ద కోడలు పట్టించుకోకపోవడం లేదని పైగా తాను చిన్నకొడుకు ఇంట్లో ఉండగా అక్రమంగా ప్రవేశించి ఇష్టం వచ్చినట్లు దూషించి చెప్పులతో దాడి చేసిందని, ఈ విషయమై వేములపల్లి పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. అయితే గత నెల 20న సదరు పెద్ద కోడలు..మామపై దాడి చేసినదృశ్యాలు అదివారం సోషల్‌మీడియా గ్రూపుల్లో వెరల్ కాగా స్థానికంగా చర్చ నీయాంశంగా మారింది.

## కొనసాగుతున్న అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు దాశ్వేతా ప్రియాంక-సుదీర్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేష్‌గౌడ్, ఉప్పునూతల నర్సింహా, ఐతరాజు శ్రీనివాస్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, చెరుకు రాముగౌడ్, ఉషాగుల శ్రీశైలంగౌడ్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మేకల అనిల్, మలిగె రవి, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు, చింతకింది గణేష్ బోసు, గంట నరేందర్, కొండ శశి, మహేందర్ తదితరులున్నారు.

## కోడి పందాల స్థావరాలపై మెరుపు దాడులు

*చౌటుప్పల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లిలో కోడి పెందాలను నిర్వహిస్తున్న స్థావరంపై పోలీసులు ఆదివారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా తంగడపల్లి-డి.నాగారం గ్రామాల సరిహద్దులో అటవీ ప్రాంతాంలో స్థావరాలపై దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి నాలుగు కోళ్ల పట్టుకోగా అందులో రెండు మృతి చెందాయని, ఐదు మొబైల్ ఫోన్లు, 25 కత్తులు, రూ.6360 నగదు, ఆరు మోటార్ సైకిల్స్‌ను స్వాదీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేసినట్లు సిఐ మన్మధకుమార్ తెలిపారు.



## కార్మిక చట్టాలను కాలరాస్తున్న

*గరిడేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త :*

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసే సమయం ఆసన్నమైందని మండల సిపిఎం కార్యదర్శి, జిల్లా సిఐటియు నాయకులు షేక్ యాకూబ్ తెలిపారు. మండలంలోని రాయని గూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్ బాడీ సమావేశం ఆదివారం కోలా నాగమణి అధ్యక్షతన జరిగింది. 44 కార్మిక చట్టాలను నాలుగు చట్టాలుగా క్రోడీకరించి కార్మికుల హక్కులను కాల రాస్తూ కేంద్రం తీసుకొస్తున్న చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలు వ్యతిరేకించకపోవడం బాధాకరమని తెలిపారు. 8 గంటల పని సమయం స్థానంలో 16 గంటల పని వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ పాలకులు అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలను వీడి ఎన్నికల్లో కార్మికులకి కనీస వేతనం 26,000 ఇస్తామని హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఈనెల 16 17 వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం ఒక గుడ్డుకు ఇచ్చేది ఐదు రూపాయలు మాత్రమేనని ఏజెన్సీలు ఏడు నుంచి ఎనిమిది రూపాయలు పెట్టి కొనాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలకు ఇప్పటికైనా వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరమణ, విజయ, సురవమ్మ, నాగలక్ష్మి, జ్యోతి, నాగమణి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు గరిడేపల్లి ఈరోజు రాయినిగూడెం గ్రామంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల జనరల్ బాడీ కోలా నాగమణి అధ్యక్షతన



జరిగినది ఈ కా ర్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు జిల్లా నా యకులు యాక ూబ్ మాట్లాడ ుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ చట్టాలపై పోరాట ం చేయాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు ఈనెల 16 17న కలెక్టర్ కార్యాలయం ముందు తమ సమస్యలు పరిష్కారం కోసం వంటా మార్పు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు 44 చట్టాలను నాలుగు చట్టాలుగా క్రోడీకరించి కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రం తీసుకొచ్చిన చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించకపోవడం బాధాకరమని అన్నారు ఈ ఎనిమిది గంటల పని దినం పోయి 16 గంటల పనిని వస్తుందని అన్నారు గత గత టీఆర్ఎస్ పాలకులు అవలంబించిన విధానాలనే కాంగ్రెస్ ఆలంబిస్తుందని అన్నారు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడి ఎన్నికల్లో కార్మికులకి కనీస వేతనం 26,000 ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు మధ్యాహ్న భోజన ఏజెన్సీ లకి ప్రభుత్వం ఇచ్చేది ఒక గుడ్డు కి ఐదు రూపాయలు మాత్రమే ఏజెన్సీలు ఏడు నుంచి ఎనిమిది రూపాయలు పెట్టి కొనసాల్సి వస్తుందని యాకూబ్ అన్నారు ఏజెన్సీలకు ఇప్పటికైనా వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆకు అన్నారు ఈ కార్యక్రమంలో వెంకటరమణ బానోతు విజయ సురబమ్మ నాగలక్ష్మి జ్యోతి కోల నాగమణి ఎడవెల్లి పద్మ లక్ష్మీ పాల్గొన్నారు లేబర్ కోడ్స్ వల్ల కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు




# శాసనమండలిలో ఎరుకలి సంఘం సమస్యలపై మాట్లాడాలి

## ఎరుకలి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీకి వినతి

*భువనగిరి రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త :*

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నని కలిసి 9వ తేదీన ప్రారంభమయ్యే శాసనమండలి సభలో ఎరుకల సంఘం సమస్యలను చర్చించి రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించే విధంగా చూడాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ నిజాంపేట్ లో ఎరుకల ఆత్మగౌరవ భవనంను పూర్తిచేయాలని,పందుల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్న ఎరుకల కుటుంబాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వంలో ప్రవేశ పెట్టిన ఎరుకల ఎంపవర్మెంట్ స్కీం ను యధావిధిగా కొనసాగించాలని, చేవెళ్ల ఎస్టీ డిక్లరేషన్ సభలో ప్రకటించిన విధంగా తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి ఎరుకల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల బడ్జెట్లో కేటాయించాలని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని.గత ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలోని ఎరుకల నాంచారమ్మ జాతరకు 5 లక్షల బడ్జెట్లో కేటాయించగా సరిపోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతడి రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ,రాష్ట్ర కోశాధికారి వనం రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్, కేతిరి రాజశేఖర్, దేవరాజు యాదగిరి, బాణాపురం శ్రీరాములు, లోకినీ సమ్మయ్య, మానుపాటి రమేష్,ఓని సదానందం, ఎల్బీనగర్ అధ్యక్షుడు ఉంద్రాతి రవికుమార్, శివ, సతీష్ , మల్లూరు ప్రసాద్ కుతాటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 15న చౌటుప్పల్ లో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

*వలిగొండ డిసెంబర్ 8 ప్రభాతవార్త :*

ఈనెల 15,16,17 తేదీల్లో చౌటుప్పల్ లో జరుగు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభల సందర్భంగా 15వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు పిలుపునిచ్చారు.ఆదివారం సిపిఎం బైక్ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం మూడవ జిల్లా మహాసభల సందర్భంగా 15వ తేదీన పదివేల మందితో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి లతోపాటు రాష్ట్ర నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభకు మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులు కర్షకులు వివిధ వృత్తిదారులు స్వచ్ఛందంగా పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభల్లో సిపిఎం గత మూడు సంవత్సరాల కాలంలో నిర్వహించిన ప్రజా పోరాటాలను చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్య దర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కలుకూరి రామచంద్రర్,బుగ్గ చంద్రమోళి,కవిడే సురేష్,దుబ్బ లింగం, నాయకులు దొడ్డి బిక్షపతి, పలుసం స్వామి,దయ్యాల మల్లేశం,పలుసం లింగం,సిర్పంగి శ్రీరాములు,గుండెపూరి నర్సింహా,చేగూరి నరసింహ,కొండూరు సత్తయ్య,సల్ల ఐలయ్య, తుమ్మల నర్సిరెడ్డి, నారి జంగయ్య,ద్యానబోయిన యాదగిరి,ఆకుల రాజు,మారబోయిన ముత్యాలు,బత్తుల నరసింహ,తొర్పునూరు శంకరయ్య,బత్తుల పురుషోత్తం,పెద్దగోని భీమరాజు, మొగిలిపాక జంగయ్య, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు



## యువజన కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

*భువనగిరి రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త :*

ఇటీవల జరిగిన కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అంతర్గత ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా మంగ ప్రవీణ్ అత్యధిక మెజారిటీతో గెలవడంతో జిల్లా కేంద్రంలో ఎన్ఎస్ యుఐ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోఆదివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు, పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద నుండి జ్యోతిరావు పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, జిల్లా కేంద్రంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేకూరేలా యువజన కాంగ్రెస్ తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ తమ సత్తాను చూపుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడుమేకల మహేష్ యాదవ్, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు, అసెంబ్లీ అధ్యక్షులు బొల్లెపల్లి వినయ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్టు సందీప్, మండల అధ్యక్షులు ఉపేందర్ గౌడ్, ఎండి. అసద్, బన్నీ, ఉదయ్, కరుణాకర్, శేఖర్, జలీల్, ఫిరోజ్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.




## సిపిఎం జిల్లా మహా సభను జయప్రదం చేయాలి.

*అత్మకూరు (ఎం) డిసెంబర్ 08 ప్రభాతవార్త:*

ఈనెల15 న చౌటుప్పల్ లో జరిగే సీపీఎం పార్టీ జిల్లా మహాసభలకు పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు,పార్టీ సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని మహ సభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల. భిక్షం కోరారు.ఆదివారం మండల కేంద్రమంలో జిల్లా మహా సభల ప్రచార,గోడ పత్రికలను పార్టీ నాయకుల తో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 న చౌటుప్పల్ లో జిల్లా మహాసభ సదస్సులను 16,17 తేదీలలో సిపిఎం పార్టీ నిర్వహిస్తుందని ఆయన తెలిపారు.జిల్లా సదస్సులు పార్టీ మండల కమిటీల సభ్యులు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు విధిగా పాల్గొనాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పార్టీ డివిజన్ నాయకులు రచ్చ.గోవర్ధన్,మండల నాయకులు రాచమల. సత్తయ్య, తుమల.సత్యనారాయణ రెడ్డి, గుణబోయిన.స్వామి,నాయిని. కృష్ణ రెడ్డి, తుమ్మలగూడెం. యాదయ్య, మల్లెల. శ్రీశైలం, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చినుకు పడితే చిత్తడే...!

*ఆత్మకూరు (ఎం) డిసెంబర్ 08 ప్రభాత వార్త:*

మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ నుంచి రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు ఉన్న ప్రధాన రోడ్డు మార్గం ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక చినుకు పడితే సరే చిత్తడిగా మారి గుంతలు, గుంతలుగా ఏర్పడి వివిధ సమస్యలతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు, స్థానికులకు రోడ్డు మార్గము నరక ప్రాయంగా మారింది. గ్రామంలోకి వెళ్లే ప్రయాణికులు,వాహనదారులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు.ఈ గుంతల రోడ్డుపై అతి కష్టంగా ప్రయాణం సాగిస్తున్నామని ప్రజలు వాపోతున్నారు. ఈ గుంతల మయమైన రోడ్డు మార్గం నుంచి ద్విచక్ర వాహనాల మీద వెళ్లే ప్రజలకు నడుము నొప్పి, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు,పాలకులు పట్టించుకో వడంలేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఈ రోడ్డు మరమ్మతులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# ఘణంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

*బీబీనగర్ డిసెంబర్ 8, ప్రభాతవార్త:*

బీబీనగర్ మండలం నెమురగొముల పరిధిలోగల సాయిగోవింద క్షేత్రంలో అయ్యప్ప స్వామి మహా పడి పూజ ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళల నుంచి వచ్చిన తంత్రి బ్రహ్మ శ్రీ ఆందలాది మన్న పరమేశ్వరన్ (కేరళలోని కాడాన్పురా దేవస్థాన తంత్రి ) చేతుల మీదుగా పడి వెలిగించారు. కొండమడుగు సన్నిధాన గురుస్వామి కనకబోయిన రాజ మల్లేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప మాల దారులు ఆలపించిన అయ్యప్ప భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లి పోయింది. ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగి పోయింది. అంతకు ముందు కురుతి పూజ, వేంకటేశ్వర స్వామి పూజ, లింగాభిషేకం, హనుమాన్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు సాయి వాడపల్లి, దత్తా త్రేయ, వెంకటేష్ గురుస్వాములు శంకర్ , రమేష్ , మధు, అరుణ్, మహేష్, వెంకటేష్ , తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని వినతి అందచేత

మిర్యాలగూడ, డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలతో పాటు, గిరిజన మారుమూల తండాల అభివృద్ధి కోసం ట్రైకార్ ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించాలని బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ఏకలవ్య గురుకుల ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు కమిటి సభ్యులు, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ అడావత్ శరత్‌నాయక్‌కు ఆదివారం దామరచర్ల మండలం కొండ్రపోల్‌లోవినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దశరథనాయక్ మాట్లాడుతూ గిరిజన జనాభా అత్యధికంగా ఉన్ననియోజకవర్గాల్లో గిరిజన అక్షరాస్యత పెంపుదలకు ఆదర్శ ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. కనీస సౌకర్యాలు లేని మారుమూల తండాలు, ఆవాసాల



అభివృద్ధి, కనీస సౌకర్యాల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలన్నారు. ఆయన వెంట బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్లా, జైత్రంనాయక్,దీరావత్ మోహన్, సైదానాయక్, జామ్లా, కౌన్సిలర్ రవినాయక్, శశిధర్‌నాయక్‌లున్నారు.

## సర్వీసు రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సర్వీసు రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని బీఎస్పీ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.పనులు పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు వాహనచోదకులు పడుతున్న ఇబ్బందులను వారు వివరిస్తూ నత్తనడకన సాగుతున్న పనుల కారణంగా వాహనాలు అదుపు తప్పడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయని, వాటర్ లైన్ సగమే పూర్తయిందని, ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని సర్వీసు రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు.లేదంటే ప్రజల పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## జిల్లాస్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

గ్రామీణ స్థాయిలో మహిళలు, రైతులు అభివృద్ధి చెందడానికి వివిధ కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్న మదర్ థెరిస్సా రూరల్ డెవలెప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నారు.సోమవారం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం చేతుల మీదుగా కట్టంగూరు మండలం యరసానిగూడెం గ్రామంలోని ఎంటీఆర్‌డిఎస్ స్టేడియంలో క్రీడోత్సవాలను ప్రారంభించనున్నారని ఆ సంస్థ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.మొదటి బహుమతి రూ.40వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.6666/- లతో పాటు ట్రోఫీలను కూడా అందించనున్నారు.ఎంట్రీఫీజు రూ.1000/- ఉంటుందని మరిన్ని వివరాలకు ఆర్గనైజర్లను 8985139284, 9553999085,9492606627ల పై సంప్రదించాలని తెలిపారు.

## రైతుల కలను సాకారం చేసినందుకు కృతజ్ఞతగా

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

బ్రాహ్మణ వెల్లెంల ఉదయసముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించి దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రైతుల కలను సాకారం చేసినందుకు గాను కృతజ్ఞతగా ఆదివారం మండల రైతులు మరియు ప్రజల పక్షాన రాష్ట్ర రోడ్డు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్థానిక వివేరా హోటల్‌లో కలిసి కృతజ్ఞతలు తెలిపి చిరు జ్ఞాపికను అందించారు మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, కౌన్సిలర్ వేణుగోపాల్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, ఎల్లందుల లింగస్వామి, చిక్కుళ్ళ శివ, దామెర ఉదయ్, రేగట్టె సతీష్, అంతటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలపై స్పందించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



నార్కట్‌పల్లి నుండి మాండ్ర గ్రామానికి వెళ్ళే రోడ్డు బాగాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకుల ద్వారా స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం,మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,దృష్టికి తీసుకువెళ్ళగా వారు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి చొరవతో ఆరు కిలోమీటర్ల వెడల్పు బిటి రోడ్డుకు 14 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినందుకుగాను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంలకు మాండ్ర గ్రామ ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు అల్లాస్ మహేష్ గౌడ్.గ్రామ ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ముందుకు వచ్చిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాలాధరులకు భిక్ష ఏర్పాటు

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



మండలంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో గురుస్వాములు మట్టిపల్లి యాద గిరి, అనంతు నాగరాజుల దాతల సహకారంతో ప్రతిరోజు అయ్యప్ప ఆంజనేయ మా ల ధారులకు మధ్యాహ్నం భిక్ష ఏ ర్పాటు చేస్తున్నారు.కా ర్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణ కేంద్రానికి చెందిన వ్యాపారస్తులు పసునూరి శ్రీనివాస్ వరలక్ష్మి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా వారికి శుభం చేకూరాలని స్వాములు ఆశీర్వదించారు.కార్యక్రమం నిర్వాహకులు శ్రీనివాస్ దంపతులను శలువాలతో సన్మానించారు.కార్యక్రమం నిర్వాహకులు దోసపాటి విష్ణుమూర్తి, రఘు, వేణు, బండారు శ్రీనివాస్‌ఐతరాజు రమేష్, మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పసునూరి రవీందర్,రమేష్, దుబ్బాక శ్రీధర్, పసునూరి మణికంఠ, బాశెట్టి శ్రీనివాస్, సంపత్, సంతోష్ స్వామి,పసునూరి వెంకన్న, మాలాధరులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం ప్రాణదానం

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)




రక్తదానం ప్రాణదానం అని గుర్తెరిగి ప్రతిఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని మనం స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు దైద నాగరాజు పిలు పునిచ్చారు. ఆదివారం ఎంఎన్‌జె క్యాన్సర్ హాస్పిటల్‌లో క్యాన్సర్ బాధితుల చికిత్స కొరకు నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో మెగా రక్తదాన క్యాంపును ఏర్పాటు చేసి 70 మందితో రక్తదానం చేయించారు.ఇంతమంది దాతలను చైతన్య పరిచి రక్తదానం చేయించిన దైద నాగరాజు మహారక్తదాన అవార్డును అందుకున్నారు.రక్తదానం చేసిన వారందరికీ ధృవకరణ పత్రాలు జ్ఞాపికలను అందజేశారు.కార్యక్రమంలో వైద్యులు డా॥అరుణ, డా॥సుహాసిని, డా॥యాస్మిన్, వాసు, నగేష్, రవి కుమార్, సంతోష్, అనురాధ, రవి, శంశుద్దీన్, రాము , మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ప్రజ్ఞాపురం రామకృష్ణ, భాస్కర్ రెడ్డి, గిరి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అల్లం కిరణ్ టాలెంట్ టెస్ట్‌కు అపూర్వ స్పందన

శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



అల్లం కిరణ్ సైన్స్ టాలెంట్‌టెస్ట్‌కు అపూర్వ స్పందన లభించిందని కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈనెల 13న కిరణ్ వర్ధంతి పురస్కరి ంచు కొని ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన టాలెంట్ టెస్ట్‌లో సుమారు 300మంది విదా ్యర్థులుపాల్గొన్నట్లు పేర్కొన్నారు. విజేతలకు 13న లోటస్ పాఠశాలలో ప్రముఖుల చేత బహుమతులు పంపిణీ చేయనున్నట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో బంగారం. వెండి అభరణాల చోరీ

మిర్యాలగూడ డిసెంబర్ 8 (ప్రభాతవార్త)

మిర్యాలగూడ పట్టణం షాబునగర్ లో తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి రెండున్నర లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, నగదును చోరీ చేశారు. విద్యుత్ శాఖ ఉద్యోగి మధు ఈ నెల 5న ఇంటికి తాళం వేసి కుటుంబంతో కలిసి హైదరాబాద్ వెళ్లారు. గుర్తు తెలియని దుండగులు తాళం పగులగొట్టి రెండున్నర తులాల బంగారు, 20 తులాల వెండి ఆభరణాలు, రూ.25వేలను చోరీ చేశారు. మధు పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## సంతోష్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన చిరుమర్తి

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మాజీ ఎంపిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రకృతి ప్రేమికుని మొక్కను బహుమతిగా అందజేశారు.

## వాలిబాల్ జట్టు ఎంపిక

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 (ప్రభాతవార్త)



కేరళలోని కాలికట్ విశ్వవిద్యాలయం వేదికగా పురుషులకు, తమిళనాడులోని విశ్వవిద్యాలయం కేరళ వేదికగా మహిళలకు నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ వాలిబాల్ పోటీలకు ఎంజియు జట్టును ఎంపిక చేశారు.ఎంజియుకు ప్రాతినిధ్యం వహించే జట్టు వివరాలను యునివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి డా॥హరీష్ కుమార ప్రకటించారు.జట్టు ఎంపికల్లో కోఆర్డినేటర్ డా॥శ్యాంసుందర్, జాయింట్ సెక్రటరి డా॥మురళి, సెలక్షన్ కమిటి సభ్యులు సుధాకర్ రెడ్డి, వీరారెడ్డి, మేక వాణి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యాసింగి పంటకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీళ్లు విడుదల చేయాలి



తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.

మండలంలోని వివిధ గ్రామాల కు శ్రీరామ్ సాగర్ కాల్వ ద్వారా యాసింగి పంటలకు తక్షణమే నీరు అందించాలని సిపిఎం మండల పార్టీ కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య అన్నారు ఆదివారం నాడు సిపిఎం పార్టీ నాయకులు శ్రీరాంసాగర్ కాలువలోకి దిగి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యాసింగి సీజన్ స్టార్ట్ అయి నేటికీ 20 రోజులు కావస్తున్నా ఇప్పటివరకు రైతులకు నీళ్లు అందించకపోవడం. బాధాకరమన్నారు వానకాలం సీజన్లో సరైన సమయానికి కాల్వ ద్వారా రైతులకు నీళ్లు ఇవ్వకపోవడం వల్ల కొన్ని వందల ఎకరాల భూములు బీడు భూములుగా మారినాయని వారు చెప్పారు. అధికారులు తక్షణమే స్పందించి ఇప్పటికైనా శ్రీరాంసాగర్ నీళ్లు తక్షణమే వదలాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య. మండల కమిటీ సభ్యులు కదారి లింగయ్య మట్టి పెల్లి లక్ష్మి చిత్తలూరి సోమయ్య వనం సోమయ్య మట్టిపల్లి శీను తదితరులు పాల్గొన్నారు

## ప్రచార యాత్ర కరపత్రం ఆవిష్కరణ



మోతె.. డిసెంబర్ 8 ప్రభాతవార్త

..మండలం లో రావి పహాడ్ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇతనాల్ కంపెనీ రద్దుకై ప్రచార యాత్ర కరపత్రాన్ని ఆదివారం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా గ్రామంలో ఇథనాల్ కంపెనీ నిర్మించడం చట్ట విరుద్ధమన్నారు. ఈ కంపెనీ నిర్మాణం వల్ల పరిసర ప్రాంతాల గ్రామాలలో నీరు ,గాలి , భూమి కాలుష్యం ఏర్పడి ప్రజలు పలు రకాల వ్యాధుల బారిన పడుతారన్నారు. ఇథనాల్ కంపెనీని రద్దు చేసి ప్రజల ప్రాణాలను రక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 11 నుండి ప్రజాభి సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కాకి నారాయణ రెడ్డి, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నాయకులు ఎస్కె.సయ్యద్,సీపీఎం గ్రామ నాయకులు ఎర్రబోయిన మాల్సూర్, వెలుగు మధు, సోమగాని మల్లయ్య, కొప్పు వెంకన్న, గ్రామ ప్రజలు బండి వేణు,కూసి ఉప్పయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ కంపెనీ దుష్పరిణామాలపై అవగాహన సదస్సును జయప్రదం చేయండి



మోతె..డిసెంబర్ 8, ప్రభాతవార్త.

..రావిపహడ్ గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఇథనాల్ కంపెనీ వలన ఏర్పడే వాయు కాలుష్య దుష్పరిణామాలపై ఈ నెల 12న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కూసుకుంట్ల సైదులు అన్నారు. ఆదివారం గోల్ తండ, కూడలి, శెట్టి గూడెం, అస్లాం తండా గ్రామాల్లో తిరిగి కంపెనీ నిర్మాణం వల్ల వచ్చే సమస్యలపై ప్రజలతో ప్రచారం చేపట్టామన్నారు. ఇట్టి కంపెనీ నిర్మాణంపై ఈ నెల 12న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే అవగాహన సదస్సు న జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి నాగయ్య, పుల్లూరి వీరయ్య, పాపిరెడ్డి, మహేందర్.మంగ్య , లాల్ సింగ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అంబేద్కర్ కు వినతి

ఆలేరు డిసెంబర్ 8 ప్రభాతవార్త

ఆలేరు మండలంలోని బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుడ్ల సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలపై కిరాయి గుండాలు దాడి చేసి విధ్వంసం సృష్టించి సనాతన ధర్మానికి, భారతీయ రాజ్యాంగానికి విఘాతం కలిగించిన దుండగులనువెంటనే కఠినంగా శిక్షించి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరుతూ ఆదివారం ఆలేరు పట్టణంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి, బీఆర్ఎస్, విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని, బజరంగ్ దళ్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో నల్లా బ్యాడ్జీలు ధరించి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్గొన్న జెసిబి ని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. దుండగులను వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయకపోతే గోమాత పరిరక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకుము ం దు అంబేద్కర్ విగ్రహానికి పూలవ ాలవేసి నివాళులర్పించారు.ఈ కాం ్యక్రమంలో బిజెపి, బీఆర్ఎస్, విశ్వ



హిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి, హిందూ వాహిని, సంఘాల నాయకులు ఆలేరు మున్సిపాలిటీ కౌన్సిలర్ సంగు భూపతి, కళ్లెం రాజు, శివ సాయి, అయిలి సందీప్, మైదం భాస్కర్, పేరుపు ఆనంద్, కుందే గణేష్, పాశికంటి సంపత్, జట్ట బాలనర్సయ్య, పుప్పాల బీరప్ప, జంగ సురేష్,మిట్టపల్లి వీరస్వామి,వస్పరి నరసయ్య, వట్టిపల్లి మొగిలి మల్లయ్య, లక్కాకుల రమేష్, లక్కాకుల ప్రభాకర్, కుందే శివ, చెక్క శేఖర్, కడకంచి శ్రీనివాస్, పల్లె సత్యనారాయణ, కటకం వెంకటేష్,అయిలి జాంగిర్, జూకంటి సంపత్,పాల్గొన్నారు.

## ఘనంగా గడ్డమీది నిఖిల్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డమీది నిఖిల్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు . కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన్ను సన్మానించారు.మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## మాజి మంత్రిని కలిసిన నాయకులు

నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజి ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, నాయకులు ఖమ్మంపాటి వెంకటయ్య, మారుపాక ప్రభాకర్ రెడ్డి, గాదరి రాంబాబు, వెంకట్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని విన్నవించారు.




## నేడు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలు సెలవు

తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.



సమస్త రైతు సోదరులకు తిరుమలగిరి మార్కెట్ పరిధిలో గల సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాల మిల్లులకు యాజమాన్యానికి ముఖ్య గమని క వాతావరణం భారీ తుఫాను హెచ్చరికలు ఉన్నందున మీ యొక్క మిల్లులలో కొనుగోలు చేసే పత్తి నిలువలు పేరుకపోయినదునా ఇట్టి సమయంలో రైతు సోదరులు పత్తిని మిల్లులకు తీసుకువస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున రైతు సోదరుల శ్రేయస్సు కోసం పత్తి మిల్లుల యాజమాన్యం మరియు రైతులకు ఇబ్బంది అయే అవకాశం ఉన్నందున నేడు అనగా సోమవారం రోజున ఎలాంటి పత్తిని మిల్లుల వద్దకు రాకుండా చూసుకోగలరు. పత్తి మిల్లు యాజమాన్యానికి ఇట్టి విషయాన్ని తెలియజేస్తూ సమస్త రైతు సోదరులకు మిల్లు యజమానులు తెలియపరచాలని ఆయన తెలిపారు లేనియెడల ఈ బాధ్యత వారే వహించవలెను

## ఎంపీ ఎమ్మెల్యేను కలిసిన నూతన యూత్ కాంగ్రెస్ నాయకులు.

తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.

యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వివిధ హోదాల్లో గెలిచిన అభ్యర్థులు ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని శాసనసభ్యులు గౌరవ మందులు సామెల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా వారు గెలిచిన అభ్యర్థులను గౌరవంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పేరాల వీరేష్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ మండల యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఓరిగంటి సత్యనారాయణ సంతాప సభను విజయవంతం చేయాలి

తుంగతుర్తి.డిసెంబర్ 8. ప్రభాతవార

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు.రిటైర్డ్ టీచర్. ఓరిగంటి సత్యనారాయణ సంతాప సభను విజయవంతం చేయాలని ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఓరిగంటి శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13 వ తారీఖున మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో సంతాప సభ ను విజయవంతం చేయాలని రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గంలోని ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు. వివిధ పార్టీలరాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు.ప్రభుత్వ ఉద్యోగులు.రిటైర్డ్ టీచర్లు. మేధావులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## అయ్యప్పలకు అన్నదానం.

తిరుమలగిరి డిసెంబర్ 8 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండల కేంద్రంలోని. గిలకత్తుల రాము గౌడ్. నాగరాజు వారి గృహంలో అయ్యప్ప స్వామి పటం పూజ నిర్వహించి 200 మంది స్వావ ులకు అన్నదాన నిర్వహించారు. అయ్యప్పలు అయ్యప్ప పాటలతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి కంచర్ల శేఖర్ కడియం ఉపేందర్ బేతుజు భాస్కరాచారి సురుగురు శ్రీనివాస్ నవీన్ జనార్ధన్ అనంతల శ్రీనివాస్ గౌడ్ అయ్యప్ప స్వాములు శివ స్వాములు హనుమాన్ స్వాములు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన ప్రజా విజయోతవాల కార్యక్రమం

*ఆలేరు ,డిసెంబర్ 8 ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ వారి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా సహాయ సంచాలకులు మహమ్మద్ కామిల్ మాట్లాడుతూ ప్రభుత్వము ఒక సంవత్సర కాలంలో చేనేత కార్మికుల సంక్షేమం గురించి అమలు చేసిన నేతన్నకు చేయూత నేతన్నకు బీమా పథకం గురించి వివరించారు ాఆలేరు నియోజకవర్గంలో 1870 మంది నేత కార్మికులకు 16.19 కోట్లను, నూతన



బీమా పథకం కింద 1.20 కోట్లను సంవత్సరకాలంలో అందజేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్, గట్టు రాజు, సిద్దులు, చేనేత సహకార సంఘాల , కార్యాలయ సిబ్బంది, చేనేత కార్మికులు పాల్గొన్నారు

## నూతన కార్యవర్గ అభినందన సభ

*తుర్కపల్లి, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

తుర్కపల్లి మండల వీర శైవ లింగాయత్ నూతన కమిటీ కార్యవర్గ అభినందన సభను ములకలపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయ ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకటాల సోమేశ్వర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా అడక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు జెలుగు అడివప్ప, మహిళా అధ్యక్షురాలు మాధురి, ఉపాధ్యక్షులు మహదేవుని బాల లింగం ,కార్యదర్శి ఇమ్మడి మల్లప్ప ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను సన్మానించారు . కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మహదేవుని ప్రభులింగం, అధ్యక్షులు మహదేవుని



శ్రీనివాస్, కోశాధికారి కడియాల అశోక్, జనరల్ సెక్రటరీ ఇమ్మడి సంతోష్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ ఇమ్మడి రాజశేఖర్ సలహా కమిటీ సభ్యులు సుంకర కుమార్, ఇమ్మడి శంకరప్ప , గంధం నాగరాజు, ఉప్పు శేఖర్, కడియాల కుమార్, ఉమ్మడి కుమార్, గాజుల శివ, మహిళ సభ్యులు ఇమ్మడి రాధా, నాగమణి పాల్గొన్నారు

# మోటకొండూరర్ మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ప్రభాతవార్త డిసెంబర్ 8మండల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని త్వరలో మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల భవన నిర్మాణాలు ,జర్నలిస్టులకు ఇండ్ల స్థలం కేటాయింపులు చేసి ఇండ్లు మంజూరు చేయిస్తామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు .ఆదివారం యాదగిరిగుట్టలోని సన్నిధి హోటల్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలన లో జరిగిన అభివృద్ధి ,జరగబోయే పనులపై విలేకరులతో సమీక్ష నిర్వహించారు మోటకొండూర్ మండల సమస్యలు వారు దృష్టికి తీసుకెళ్లగా రాయగిరి మోత్కూరు రోడ్డు కాటపల్లి బ్రిడ్జి దగ్గర ఒక కిలోమీటర్ వరకు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న పడుతున్నారని, మండలంలో వర్టూరు నుండి అమ్మనబోలు వరకు ఆలేరు నుండి దిలావర్పూర్ మీదుగా మాటూర్ వరకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని వాటి నిర్మాణం త్వరలో చేపట్టుతామని



తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని,మోటకొండూర్ చేరువు 2,3రోజులలో అలుగుపోస్తుందని తెలిపారు అలాగే జర్నలిస్టుల సమస్యలు కూడా త్వరలో తీర్ధమని తెలిపారు. మండలానికి అధిక నిధులు తీసుకొచ్చి మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మదర్ డైరి చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మోత్కూరు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ లు చైతన్య, విమలలు ,మాజీ ఎ పి పి లు ,మాజీ జడ్ పి టి సి లు,మండల పార్టీ అధ్యక్షులు పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయాలి

*తుర్కపల్లి ,డిసెంబర్ 8 ప్రభాతవార్త*

డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే సిపిఎం జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోత రాజు జహంగీర్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కారా ్యలయం ముందు మండల కమిటీ ఆధ్వర్యంలో జన జాతర బహిరంగ సభ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, గడ్డమీది నరసింహ, ఆవుల కలమ్మ, కోట నాగరాజు, కృష్ణమూర్తి పాల్గొన్నారు

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందిన సోదరులకు బీర్ల ఐలయ్య సన్మానం.

*రాజాపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన బల్లయాదేశ్ ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాగా రాజాపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా అతని సోదరుడు బల్ల మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ఈ సందర్భంగా బల్లయాదేశ్ నేత బల్ల మహేష్ నేత అన్నదమ్ములను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువలతో సత్కరించారు. ఈ కార్యమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిలివేరు బాలరాజు గారు,విఠల్ నాయక్ రేణుకుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్ , బొందుగుల గ్రామశాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్ , గోలి ఉదయ్ కిరణ్ నేత తదితరులు పాల్గొని అభినందించారు.



## నూతన దంపతులను ఆశీర్వదించి ఆర్థిక సాయం చేసిన కల్లూరి రామచంద్రారెడ్డి

*రాజపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*

రాజాపేట మండల కేంద్రానికి చెందిన నూతన దంపతులను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచ ంద్రారెడ్డి ఆశీర్వదించి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎ స్ జిల్లా నాయకులు ఎర్రగో కుల జస్వంత్, రాజాపేట మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, భాస్కర్ తదితరులున్నారు







## రాజపేట మండలంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానన్న బీర్ల ఐలయ్యకుకు సన్మానం

*రాజపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 10 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం ఒక సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జరగడంత ోపాటు రాజపేట మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ ఆదివారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పాలన పూర్తి ఏడాది గడిచిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజపేట మండలంకు పాలెం గండి ద్వారా గొలుసు కట్టు చెరువులను రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు, బీజీల నిర్మాణాలు, బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు మండలంలోని అన్ని శాశ్వత సమస్యల పరిష్కారాలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడంతో ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుతూ సత్కరించారు. బల్ల యాదేశ్,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు బల్ల మహేష్,, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## 6 లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత.

*రాజాపేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త*



రాజపేట మండలం బొందుగుల గ్రామం చెందిన బొమ్మ నాగమణి అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆస్పత్రిలో చేరగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నాగమణికి వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి ద్వారా 6,00,000 విలువైన చెక్కును మంజూరు చేసి అందజేశారు. ఆదివారం అట్టి చెక్కును నాగమణి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్ధులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, బల్లయాదేశ్, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, రాంజీ, నర్సిట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానానికి స్వామి విగ్రహం ,అభిషేక పాత్రలు అందజేత

*తుర్కపల్లి ,నవంబర్ 8 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి కొండపైన ఉన్న సన్నిధాన స్వాములకు పాముల జహంగీర్ జయమ్మ దంపతులు శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి విగ్రహం, అభిషేక పాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా గురు స్వామి తిప్పారం నాగ మాట్లాడుతూ సన్నిధానానికి స్వామివారి విగ్రహాన్ని అందజేయడం సంతోషకరమైన విషయమని, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, అఇష్ట ఐశ్వర్యాలు స్వామి వారు కల్పించాలని, ఎల్లవేళలా అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వాములు తిప్పారం బ్రహ్మచారి, సందీప్ చారి, కార్తీక్, బాలకృష్ణ ,మణికంత, సుంకి శివ, భాస్కర్ రెడ్డి ,నరేష్, అఖిల్, పాల్గొన్నారు

# అర్హులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 8 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణంలో అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పేదలు సొంత ఇండ్లు లేక అల్లాడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పేదలకు సొంత ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా ఇంటి జాగా ఉన్న అర్హులకు రూ.5 లక్షలు, ఏ జాగా లేని వారికి ఫణిగిరిగట్టు వద్ద సింగిల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ఇందులో రాజకీయ జోక్యం లేకుండా నిజమైన పేదలకు ఇండ్లు వచ్చేలా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరా సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంతోపాటు అక్కడ ట్రాఫిక్‌నియంత్రణ, సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, జిల్లా కమిటి సభ్యులు దుగ్గి



బ్రహ్మంం, నాయకులు శీలం శ్రీను, తుమ్మకొమ్మ యోనా, రేపాకుల మురళి, చిన్నం వీరమల్లు, నర్సింగ్ లింగమ్మ, తురక వీరయ్య, ఎలక సోమయ్యగౌడ్, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, చింతకాయల పర్వతాలు, పాశం వీరబాబు, దుగ్గి వేణు, ముసిని శంభయ్య, ఉప్పతల గోవిందు, బాణోతు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గం ను అభివృద్ధి చేస్తున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్ టౌన్, డిసెంబర్ 8, ప్రభాతవార్త



హుజూర్ నగర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి లోకి ముందుకు తీసుకెళ్తు న్నారని పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము అన్నారు . ఆదివారం హుజూర్ న గర్ పట్టణం లోని ఇందిరా భవన్ లో జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో తెలంగాణలోనే హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలను భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివృద్ధి చేయడానికి అనునిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలోనే పట్టణంలోని పేదలందరికీ సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి ఉత్తమ్ అందజేయ నున్నారని తెలిపారు. యువజన కాంగ్రెస్ మండల కమిటీని అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించి ఏర్పాటు చేస్తామని తెలిపారు వచ్చే స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కార్యకర్తలు సైనికులు వలె పనిచేస్తారన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పిల్లి.శివ,కస్తాల రవీందర్, గొట్టె ముక్కుల రాములు, కస్తాల సైదులు ,దగ్గుపాటి బాబురావు, బొల్లెద్దు అరుణ్ కుమార్, ఊదర రంజిత్, కొల్లపూ ప్రవీణ్,భారతం రాజు, కామల్ల రాజా, మెండ రమేష్, కందుల వెంకన్న మాదుగుల దశరథ్, తదితరులు పాల్గొన్నారు

# వృద్ధ దంపతులకు షష్టిపూర్తి మహోత్సవం



**వృద్ధ దంపతుల వద్ద ఆశీర్వచనం తీసుకుంటున్న కుటుంబ సభ్యులు**

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్8, ప్రభాతవార్త:

మండలంలోని అమరవరం గ్రామంలో ఎంతో అన్యోన్యంగా కలిసిమెలిసి ఉంటున్న వృద్ధ దంపతులు కర్నాటి లచ్చిరెడ్డి(95) అక్కమ్మ (89) ల షష్టిపూర్తి మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. లచ్చిరెడ్డి దంపతులకు ఒక కుమారుడు నలుగురు కుమార్తెలు ఉన్నారు. మూడు తరాలకు చెందిన 70 మంది కుటుంబ సభ్యులు అందరూ ఒకే వేదికపై చేరి సందడి చేశారు.మనవండ్లు, ముని మనవండ్లు ,మనమరాండ్లు తో కలిసి షష్టిపూర్తి కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి కానుకలు అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. వృద్ధ దంపతులు మాట్లాడుతూ బంధాలు బంధుత్వాలు మంట కలిసిపోతున్న ఈ రోజుల్లో మూడుతరాల బందువులను ఒకే వేదిక వద్ద కలిపి పండుగ వాతావరణంలో షష్టిపూర్తి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులు కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసారు. ఈ వేడుక కోసం దూరప్రాంతాల నుంచి బంధువులు , ఇతర దేశాల్లోని మనవళ్లు హాజరవటంతో గ్రామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో కుమారుడు కర్నాటి సైదిరెడ్డి , మాజీ సర్పంచ్ దొండపాటి ఆదిరెడ్డి ,బలుపునూరు వెంకటరెడ్డి, ప్రతాపరెడ్డి, సీతారామరెడ్డి, నరసింహారెడ్డి, యాదగిరిరెడ్డి, కుమార్తెలు ,అల్లుళ్ళ ,మనవళ్ల మనవరాళ్ళు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొల్లు వెంకటేశ్వర్లు-సంధ్యల కుమారుడు ఈశ్వర వంశీ కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దేప అనిల్, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాథం, కుంటల శశికాంత్, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహా, కాంశెట్టి మణి, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహా, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్, స్వామిదాస్ తదితరులున్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

హుజూర్‌నగర్ రూరల్, డిసెంబర్8, ప్రభాతవార్త:

మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన కొందరు కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు . ఆదివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీలో చేరిన పిఎసిఎస్ డైరెక్టర్ అంబల్ల సైదులు , పొదిల బిక్షం లకు మాజీ ఎంపీటీసి చీకూరి రాజారావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ హుస్సేన్ మియ, మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య ,నకిరేకంటి కోటయ్య, పొదిల ఏడుకొండలు, షేక్ బాల సైదా, బెల్లంకొండ ఉపేందర్, చీకూరి నారాయణ ,షైక్ మొగలన్ ,చీకూరి రాంబాబు, చీకూరి నాగ సైదులు, పొదిల వెంకటేశ్వర్లు ,దస్తగిరి ,అయితగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ వార్త

# శ్రీసూర్యదేవునికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు డిసెంబర్ 8 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియాన గర్‌లో వేంచేసియున్న శ్రీవే ణుగోపాలస్వామి ఆలయంలో ఆదివార ం సందర్బంగా శ్రీసూర్యదేవునికి సూర్య నమస్కరవలు, సహస్రనామ , అభిషేకవలు, హా రతులు, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాధుని రం గభట్ట రాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రజకుల ఐక్యత కోసం పోరాడుదాం

## రజక సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీను

నేరేడుచర్ల డిసెంబర్ 8 ప్రభాతవార్త

రజకుల ఐక్యత కోసం రజక సామాజిక వర్గం పోరాడాలని రజక సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి చిలకరాజు శ్రీను పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ రజకుల్లో ఐక్యత లేకపోవడంతో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా రజకుల అభివృద్ధి కోసం పాలకులు దృష్టి సారించడం లేదని విమర్శించారు.రజకుల ఓట్ల కోసం తాపత్ర పడుతున్నారే తప్ప రజకుల సంక్షేమ కోసం చేసింది ఏమీ లేదని, తెలంగాణ వ్యాప్తంగా రజకులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ ఉద్యమ నాయకురాలు చాకలి ఐలమ్మ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పు బిక్షపతి తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర ను ప్రారంభిస్తున్నారని తెలిపారు.ఆయన చేపట్టే పాదయాత్రను దిగ్విజయం చేయాలని కోరారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని మాజీ సిఎం కేసిఆర్‌కు వినతి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త



గత సర్పంచుల కాలంలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల మంజూరుకూ అసెంబ్లీలో చర్చించి మంజూరు అయ్యేలా తమకు న్యాయం చేయాలని కోరుతూ మాజీ సిఎం కేసిఆర్‌కు సర్పంచుల ఫోరం ప్రతినిధులు ఆదివారం విన్నవించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది అవుతున్నా నేటి వరకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుండా వ్యవహారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు సుర్వి యాదయ్యగౌడ్ తదితరులున్నారు.

# డిశంబర్ 15న జరిగే జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

### -సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నరసింహులు

*యాదగిరిగుట్ట,ప్రభాతవార్త :*

డిసెంబర్ 15, 16, 17న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం మూడవ మహాసభలు డిసెంబర్ 15 న చౌటుప్పల్‌లో జరిగే జనజాతర బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ (యం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు





మంగ నరసింహులు అన్నారు.ఆదివారం సిపిఐ(ఎం) జిల్లా మూడవ మహాసభల జయప్రదంకై సిపిఎం యాదగిరిగుట్ట మండల కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 న చౌటుప్పల్ లో జరిగే జిల్లా బహిరంగ సభ జయప్రదం కోరుతూ మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన మంగ నర్సింహులు మాట్లాడుతూ ... నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ సిపిఐ (యం) అని అన్నారు. యాదగిరిగుట్ట దేవాలయంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. దేవాలయంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని కోరారు. ఇల్లు లేని పేదలందరికీ రియల్ ఎస్టేట్ వెంచర్లలో మున్సిపాలిటీకి కేటాయించిన 10 భూమి నుండి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహాసభ అనంతరం యాదగిరిగుట్ట దేవాలయం పైన అవినీతి ఇతర అనేక సమస్యల పైన పోరాటాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉధృతం చేయనున్నట్లు చెప్పారు. మోడీ దేశంలో అధికారంలోకి వచ్చిన నుండి రైతులకు , కార్మికులకు ,ప్రజలకు నష్టం చేసే విధానాలు అవలంబిస్తుందని,మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్నదని విమర్శించారు.నేడు దేశంలో నిరుద్యోగం పెంచుతుందని, పేదరికం కూడా మరింత పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.రోజు రోజుకు నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని వీటన్నిటికీ కారణం ప్రభుత్వ విధానాలని ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు. సిపియం జిల్లా,రాష్ట్ర , జాతీయ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో ప్రజా సమస్యలు చర్చించి భవిష్యత్ పోరాటాలు నిర్ణయిస్తారని తెలియజేశారు. డిసెంబర్ 15,16,17 న జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 15 న చౌటుప్పల్ లో గొప్ప జనజాతర బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, తమ్మినేని వీరభద్రం,కేంద్రం కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, మాజీ లీలితి జూలకంటి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలియజేశారు.ఈ బహిరంగ సభలో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముందుగా పెద్ద కందుకూరు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ మండలంలోని పలు గ్రామాల గుండా యాదగిరిగుట్ట పట్టణంలో నీ పురవీధుల గుండా బైక్ ర్యాలీ నిర్వహించి పాదాల వద్ద ముగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాబోయ్ పోశెట్టి, మాజీ సర్పంచ్ బీమ గాని రాములు గౌడ్, శాఖ కార్యదర్శి కాల్లె స్వామి, పత్తి నరసింహులు, జమ్ము వెంకటేష్,పాల సంఘం చైర్మన్ జోగు శ్రీనివాస్, గుర్రం కిష్టయ్య, బిమగాని సోములు, కాలే రాజు, ముప్పిడి శంకరయ్య, జాగిల్లపురం శ్రీనివాస్, జాగిల్లాపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త

## తోటి మిత్రుని అండగా పూర్వ విద్యార్థులు

*నార్కట్‌పల్లి,డిసెంబర్ 8 ప్రభాతవార్త*

అనారోగ్యంతో అకాల మరణం చెందిన తోటి మిత్రునికి అండగా నిలబడ్డారు పూర్వ విద్యార్థులు.మడంలంలోని బ్రాహ్మణ వెల్లెంల జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 2003-2004 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థి చింతకింద అనిల్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆయన మృతి పట్ల తోటి విద్యార్థులు తవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ తోటి విద్యార్థులు వారి కుటుంబానికి తమ వంతు సహకారంగా రూ.64,000/- ఆర్థిక సహకారాన్ని వారికుటుంబానికి అందజేశారు.ఆదివారం అనిల్ చిత్రపటానికి పూట మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు.అదే విధంగా భవిష్యత్తులో ఎటువంటి అవసరం వచ్చినా మిత్రులందరము అండగా ఉంటామని భరోసాను కల్పించారు.స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన వారందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతుల తెలిపారు.నరసింహ, బొడ్డుపల్లి శంకర్, కాసం అశోక్, రామోజు మదనాచారి, బొలుగూరి లింగస్వామి, ఏ.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీ బస్సుల టికెట్ చార్జీపై 10 రాయితీ

### డిసెంబరు నెలలో ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్ ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

*డిసెంబర్ 8, ప్రభాతవార్త బాలసముద్రం*



:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (గిబిళీళిగిది) ఏసీ బస్సుల బేసిక్ టికెట్ చార్జీపై 10 శాతం రాయితీ ప్రకటించింది. ఈ ఆఫర్ డిసెంబర్ నెలలో లహరి ఏసీ స్లీపర్, ఏసీ సీటర్ స్లీపర్, మరియు రాజధాని బస్సులకు అందుబాటులో ఉంటుంది అని వరంగల్ రీజియన్ మేనేజర్ శ్రీ డి. విజయభాను తెలియజేశారు. ప్రయాణికులకు అధిక స్థాయి సౌకర్యాలను మరింత సమీపంలోకి తీసుకురావడం, ప్రయాణాన్ని మరింత అందుబాటుగా చేయడం ఈ ఆఫర్ యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల కోసం ఈ 10 తగ్గింపు అన్ని ఏసీ బస్సుల ద్వారా అందుబాటులో ఉన్న రూట్లకు వర్తిస్తుంది అని అన్నారు. ప్రయాణికులు ఈ ఆఫర్‌ను ఉపయోగించుకొని సౌక ర్యవం తమైన ప్రయాణం వినియోగించుకోగలరని ఒక ప్రకటనలో ప్రయా ణికుల ను ఆర్టీసీ రీజినల్ మేనేజ ర్ డి. విజయభాను కోరారు. మరిన్ని వివరాల కోసం ప్రయాణికులు 9959226056, నంబర్‌కు సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

# కామధేను పురస్కారం అందుకున్న విద్యాధర చారి

*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*

సూక్ష్మ కళా రంగంలో అతడి సూక్ష్మ కళ మహాద్భుత సృష్టి. సూక్ష్మదర్శినితో చూస్తే తప్ప కనిపించని సూక్ష్మ కళా ఖండాలను సృష్టించడంలో అతడు దిట్ట.నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామానికి చెందని ప్రముఖ సూక్ష్మకళాఖండాల నిపుణులు డాక్టర్ ముంజంపల్లి విద్యాధరచారి అని చెప్పవచ్చు.గతంలో సూక్ష్మకళారంగంలో అద్భుతాలు సృష్టించారు.ఆదివారం హైద్రాబాద్‌లోనిరవీంద్రభారతిలో హైకోర్టు జడ్జి సూర్యపెల్లి నందా చేతులమీదుగా కామధేను జాతీయ పురస్కారం అందుకున్నారు.చింతపల్లి మండలం కురుమపల్లి గ్రామానికి చెందిన ఇతను ఆవగింజపై ఆదిదేవుడు వినాయకుడి చిత్రాన్ని చిత్రించి జై గణపతికి జై అంటూ తెలుగు అక్షరాలలలో వ్రాశారు.భారత మాజి రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం పేరును తల వెంట్రుకపై ఏపిజె అప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆంగ్ల అక్షరాలలో రాసి అబ్దుల్ కలాంకు అందజేసి ఆయన అభినందనలు అందుకున్నారు. ఒకే ఒక బియ్యపు గింజపై 133 తెలుగు అక్షరాలు గల జాతీయ గీతాన్ని వ్రాసి అందరినీ అబ్బురపరిచాడు. ప్రపంచంలోనే అతి చిన్న తాళం,తాళంచెవి తయారు చేసి 2004 సంవత్సరంలో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో తన పేరు నమోదు చేసుకున్నారు.మహాశివరాత్రి పర్వ దిన్నాన్ని పురస్కరించుకొని సూది



రంధ్రంలో ఆరు స్వర్ణ శివ లింగాలను అమర్చారు.గురివిదం గింజలో ఇమిడే చదరంగాన్ని రూపొందించారు.ఫారెస్ట్ బీట్ పరీక్ష ప్రశ్నా పత్రంలో డాక్టర్ ముంజంపల్లి విద్యాధర్‌చారికి సంబందించిన ఒక ప్రశ్నను చేర్చడం అతడి సూక్ష్మకళా ప్రతిభకు నిదర్శనం అని చెప్పవచ్చు.భవిష్యత్తులో తన చేతిలో రూపుదిద్దుకున్న సూక్ష్మకళాఖండాలతో హైద్రాబాద్ నగరంలో మ్యూజియంను ఏర్పాటు చేయాలన్నది డా. విద్యాధరచారి లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా కుర్మపల్లి గ్రామవాసి అవార్డు అందుకోవడం పట్ల గ్రామ ,మండల ప్రజలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన చింతపల్లి

*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*

స్వామియే శరణం అయ్యప్ప ...అయ్యప్ప శరణం స్వామియే శరణం శరణం అయ్యప్ప స్వామి అంటూ అయ్యప్ప స్వాములు మండల కేంద్రంలో సాయి సుమంగళి గార్డెన్స్‌లో సత్యనారాయణ గురుస్వామి ఆధ్వర్యంలో గోవిందు భారతమ్మ,నారయ్య కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమం 108 కలశములతో అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తి పారవశ్యంలో చింతపల్లి గ్రామం మునిగితేలింది.అయ్యప్ప స్వామి శరణుఘోషతో గ్రామమంతా మార్మోగింది.మహా పడిపూజకు మండలంనుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.అయ్యప్ప స్వామి శరణు శరణు అంటూ భక్తులు చేసిన నినాదాలతో చింతపల్లి దద్దరిలింది.ఈ సందర్భంగా 18వ పాదం గురుస్వామి గోవిందు యాదగిరి ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి పాటలు,అయ్యప్ప స్వామి భజనలు భక్తులను అలరించాయి.అడుగుకొక దేవతా విగ్రహం ఏర్పాటు చేశారు.పూజారులు శబరిమలలో నిర్వహించిన విధానంలోనే పూజలు చేయడంతో నిజంగా శబరిమలలో ఉన్నామనే భావన భక్తుల్లో కలిగింది.భారీ సెట్టింగులు వేయడంతో కొత్త ఆధ్యాత్మిక ప్రపంచంలోకి అడుగుపెట్టిన అనుభూతిని పొందారు.అయ్యప్ప స్వామి దివ్యరూపాన్ని దర్శించుకొని భక్తులు తన్మయం చెందారు. మాలధారణ చేసిన భక్తులు భజనలు,నృత్యాలు చేస్తూ వస్తుంటే భక్తులు వారి పాదాలను మ్రొక్కి భక్తిని చాటుకున్నారు.మండపంలో శబరిమలై అయ్యప్ప స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు.అభిషేకం,108 కలశపూజ,పడి పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ముందుకుగా విఘ్నేశ్వర పూజ,సుబ్రమణ్య స్వామి, అయ్యప్ప చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామికి పుష్పాభిషేకంతోపాటు క్షీరాభిషేకం చేసి స్వాముల ఆశిస్సులు పొందారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరై స్వాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,ఆంజనేయ స్వాములు, శివ స్వాములు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేయుత

*వలిగొండ డిసెంబర్ 8 ప్రభాతవార్త :*
మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే. సర్వయ్య



అనారోగ్యంతో మృతి చెందగా అదే గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు మాజీ మచ్చ గిరి గుట్ట చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియ ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ బిక్షపతి, సింగల్ విండో వైస్ చైర్మన్ బిక్షపతి,మాజీ సర్పంచ్ శంకరయ్య,మాజీ ఉపసర్పంచ్ నరసింహ, సత్య రాములు,జడిగే.గోపాల్, మచ్చేందర్,నరేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బండి రవిని సన్మానించిన మాజీ ఉపసర్పంచ్ గోపాల్

*బీబీనగర్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:*
వలిగొండ మండలం వెంకటాపురం మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి



ఆలయ కమిటీ సభ్యులు, అర్రూర్ గ్రామ వాస్తవ్యులు బండి రవి ముదిరాజును కొండమడుగు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కనక బోయిన గోపాల్ ముదిరాజ్ ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. ముదిరాజుల సంక్షేమానికి పాటుపడాలని ఆకాంక్షించారు.

## ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్ డిసెంబర్ 8, ప్రభాత వార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన చిన్నగల్ల గోపమ్మ కుమారుడు చినగళ్ల బాబు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని గ్రామ మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ ఆదివారం పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేశం ముత్యాల గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు మంద పెంటయ్య, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అరిగిపోచయ్య ముదిరాజ్, కాడిగళ్ల బసవయ్య పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చందా రామమూర్తి

*కేతేపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త:*
ఇటీవల మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన పల్లె చంద్రమ్మ కుటుంబానికి తన వంతు సహాయంగా 25కిలోల సన్న బియ్యం మరియు నిత్యావసర సరుకులు కూరగాయలు పంపిణీ చేసి బీద వారిపై తనకున్న ప్రేమను బీద వారికి ఆపద అంటే తన వంతు సహాయం చేసే మానవతా మూర్తి చందా రామమూర్తి తాను చేసిన సహాయానికి చంద్రమ్మ కుటుంబ సభ్యులు మరియు కాలనీ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలోని దండెం జోజి, పల్లె గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కెప్టెన్‌గా కుర్మేడు విద్యార్థిని మనిషా

*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*
ఎన్‌జిఎఫ్ అండర్ 14 కబడ్డీ టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టుకు



కెప్టెన్‌గా కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మనిషా ఎంపిక కావడం జరిగింది. మహారాష్ట్ర లోని అమరావతిలో జరగబోతున్న మండల స్థాయి నుండి జిల్లా,జోనల్,రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచడమే కాకుండా జిల్లా జట్టును విజేతగా నిలపడంలో కుర్మేడు విద్యార్థులు చూపిన నైపుణ్యాలను రాష్ట్ర స్థాయి అధికారులు, క్రీడాకారులు అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుర్మేడునుండి అండర్ 14 బాలికల కబడ్డీ విభాగంలో మనిసా ,దేవిశ్రీ జాతీయ స్థాయికి ఎంపిక అవడం జరిగింది. అదేవిదంగా అండర్ 17 బాలుర కబడ్డీ విభాగంలో కార్తీక్, అండర్ 19బాలిక కబడ్డీ విభాగంలో మల్లిక ,అండర్ 14 వాలీబాల్ బాలుర విభాగంలో ముకేష్,జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక అవడంపట్ల మండల విద్యాధికారి అంజయ్య, పాఠశాల ప్రధానోపాద్యాయులు అనంతరెడ్డి విద్యార్థులను,పాఠశాల పిడి చంద్రయ్యను అభినందించి విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

## టిటిప టిఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*
చింతపల్లి మండలంలోని ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ మండల



నూతన కమిటీ సమావేశాన్ని ఆదివారం జిల్లా అధ్యక్షులు శ్రీరామ్,జనరల్ సెక్రటరీ మొతిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిటిప మండల ప్రసిడెంట్ వెంకటయ్య ,జనరల్ సెక్రటరీ జగన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కార సాధనలో టిటిప టిఎస్ ఎప్పుడూ ముందుంటు ందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు లక్ష్మి,జిల్లా అడ్వైజర్ ,సీనియర్ ఉపాధ్యాయులు జగ్రామ్,కిషన్‌లాల్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ క్రీడల్లో రాణిస్తున్న మల్లిక

*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*
హర్యాన రాష్ట్రంలోని భీవానిలో జరుగుతున్న ఎస్‌జిఎఫ్ అండర్ 19 బాలికల కబడ్డీ పోటీల్లో చింతపల్లి మండలం కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.మల్లిక ఉత్తర భారతదేశ రాష్ట్రాల జట్లతో పోటీలో మంచి నైపుణ్యాలు ప్రదర్శిస్తూ క్రీడాభిమానుల అభినందనలు



పొందుతున్నది. ఈ క్రీడాకారిణి ఇలాగే మంచి ప్రతిభను కనబరుస్తూ భవిష్యత్తులో మహిళల ప్రోకబడ్డీకి ఎంపిక కావాలని గ్రామ పెద్దలు, క్రీడాకారులు ఆశిస్సులు తెలియజేశారు. బాలికలను చదువుకే పరిమితం చేస్తున్న ఈ రోజుల్లో బాలిక తండ్రి శేఖర్ అమ్మాయికి కబడ్డీ మీద ఉన్న ఇష్టంతో ఈ క్రీడవైపు మలిపి స్థానిక పాఠశాల పిడి ద్వారా మంచి మెలకువలు నేర్పించి ఈ రోజు జాతీయ స్థాయి క్రీడాకారిణిగా తీర్చి దిద్దినందుకు బాలిక తండ్రి శేఖర్‌ను పాఠశాల పిడినిఇ ప్రధానోపాద్యాయలు,ఉపాద్యాయిని ఉపాద్యాయులను గ్రామ పెద్దలు అభినందించారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఘన సన్మానం

*చింతపల్లి,డిసెంబర్8,ప్రభాతవార్త:*
యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో చింతపల్లి మండలం నుంచి ఎన్నికైనవారికి యూత్ నాయకులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం సన్మాన



కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చింతకుంట్ల రాకేష్,చింతపల్లి మండల అధ్యక్షుడిగా మునుకుంట్ల శేఖర్ గౌడ్‌లు ఎన్నిక కావడంతో వారిని చింతపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆవుల రమేష్,చిక్కొండ సాయిరాం,ప్రధాన కార్యదర్శి పుప్పాల నరేష్,ఓబిసి ప్రధాన కార్యదర్శి ముద్దం శివ ఘనంగా శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. యూత్ సమస్యల పరిష్కారానికి ,యువతకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## మానవత్వం చాటుకున్న బాల్య మిత్రులు

### ..తోటి స్నేహితులకు ఆపద వస్తే ఆదుకోండి

### ...ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

*చండూరు,డిసెంబర్8,ప్రభాతవార్త:*
వారంతా చండూరు గాంధీజి పాఠశాలలో చదువుకున్న బాల్యమిత్రులు(2011-12 పదవ తరగతి బ్యాచ్). బాల్య మిత్రులలో ఒక అమ్మాయి దోమలపల్లి జ్ఞానేశ్వరి భర్త ఇటీవల మరణించారు. వారికి ఇద్దరు ఆడపిల్లలు. భర్త మరణంతో స్నేహితురాలైన జ్ఞానేశ్వరి దు:ఖంలో మునిగారు. ఏవిదంగానైనా తమ స్నేహితురాలు జ్ఞానేశ్వరికి సహాయపడాలనే ఆలోచన బాల్య మిత్రులకు వచ్చింది. వచ్చిందే తడవుగా వెంటనే తోటి స్నేహితులంతా కలిసి కొన్ని డబ్బులను జమ చేశారు. అంతా కలిసి సమకూర్చిన 87వేల రూపాయలను తీసుకొని తమ గురువు అయిన గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు వద్దకు వెళ్లి విషయం తెలుపగా, ఆయన తన గాంధీజీ ఫౌండేషన్ ద్వారా 20 వేలరూపాయలను కలిపి లక్ష రూపాయలను జ్ఞానేశ్వరి ఇద్దరి కుమార్తెల పేరుమీదుగా బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయాలని నిర్ణయించుకొన్నారు. ఆదివారం గాంధీజీ విద్యాసంస్థల యందు లక్ష రూపాయల చెక్కును ,7 వేల రూపాయల నగదును గురుశిష్యులందరూ కలిసి దోమలపల్లి జ్ఞానేశ్వరికి అందించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థలు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ గాందీజీ విద్యాసంస్థల పూర్వ విద్యార్థులు మానవత్వం చాటుకున్నారని,వీరిని ఆదర్శంగా తీసుకొని బాల్యంలో కలిసి చదువుకున్న స్నేహితుల్లో ఎవరికైనా ఆపద వస్తే ఆదుకోవాలని ,అందుకు ఎప్పుడు తాను ముందుంటానని అన్నారు. దోమలపల్లి జ్ఞానేశ్వరి ఇద్దరు పిల్లలను పదవ తరగతివరకు తమ గాంధీజీ ఫౌండేషన్ ఉచితంగా చదివిస్తుందని ,ఆమె ధైర్యంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజి విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, మాదగోని స్వామి, పులకరం వెంకన్న, సోము రవికుమార్, మన్నెం ప్రవీణ్,గురిజ శివ, మొమ్మరగోని ఉదయ్,విష్ణువర్ధన్‌రెడ్డి,నాంపల్లి అశోక్,ఎర్రజెల్ల అనిల్,బోడ విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తాం: ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*బీబీనగర్ డిసెంబర్ 8, ప్రభాతవార్త:*

ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అన్నారు. మండలంలోని కొండమడుగు సమీపంలో గల కేఎస్ఎన్ఆర్ జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా 5వ జిల్లా మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖునే జీతాలు చెల్లిస్తున్నామని, ఎంతోమందికి పదోన్నతులు,బదిలీల ప్రయోజనాలు కల్పించామని, ఇంకా పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సి, తదితర విద్యారంగ సమస్యలన్నీ విడతల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం ,సామాజిక స్పృహ లక్ష్యాలుగా హక్కులు, బాధ్యతలు నేత్రాలుగా మన సంఘం పనిచేస్తుందని అన్నారు. కొత్తగా ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన మిత్రులు సీనియర్లు ఎన్నో పోరాటం చేసే సాధించిన విషయాలు అధ్యయనం చేయాలని, సంఘ కార్యక్రమాలకు ఎక్కువ సమయం కేటాయించాలన్నారు. బడికి వచ్చే వ్యవసాయ కూలీల, పేద పిల్లలను అన్ని రంగాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. అన్ని మండల కమిటీలు, జిల్లా కమిటీ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, ప్రతి పైసా పొదుపుగా ప్రయోజనకరంగా ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి చేస్తున్న పోరాట కార్యక్రమాలకు సద్వినియోగం చేయాలని కోరినారు. మనం నిర్ణయించుకున్న లక్ష్యాలను, కర్తవ్యాలను ప్రతి సంవత్సరం క్రమక్రమంగా నెరవేర్చుకుంటూ ముందుకెళ్లాలని, ఆ విధంగా సంఘాన్ని పటిష్టం చేయాలని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరొకసారి అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని వరంగల్ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మిర్యాల దామోదర్, ముక్కెర్ల యాదయ్య విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు నాగమణి, ఉపాధ్యక్షులు వెంకటాచారి, సంగు వనిత, జిల్లా కోశాధికారి ఇటికాల మల్లేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెతుకు సైదులు, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, రాజగోపాల్, సుధర్మారెడ్డి, ముత్యాలు, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి కంచి రవికుమార్, మమత, జిల్లా ఎడిట్ కమిటీ కన్వీనర్ జీవీ రమణ రావు, సభ్యులు కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ నర్సిరెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు,సభ్యులు, టాప్రా నాయకులు బుచ్చి రెడ్డి , జ్ఞానేశ్వర్ రెడ్డి, కందుల మల్లారెడ్డి, అరుణమ్మ, బాలరాజు, బుగ్గయ్య పాల్గొన్నారు.




# ప్రజా సంక్షేమమే ధ్యేయం

**-నేను చేసింది గోరంత... చేయాల్సింది కొండంత ఉంది**

**-జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించేందుకు కృషి చేస్తా**

**-ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య**

*యాదగిరిగుట్ట డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ ప్రజా పాలన సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ప్రగతి నివేదికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకమైన మీడియా సమావేశం నిర్వహించి ప్రజలకు నివేదికను అందజేశారు.. ముందుగా ఆలేరు నియోజకవర్గం ప్రజా పాలన ప్రగతి నివేదికను పోస్టర్ రూపంలోఆవిష్కరించారు. ప్రజా పాలన ఏర్పడి, ప్రభుత్వ విప్ గా,ఎమ్మెల్యేగా ఎన్నికయై సంవత్సర కాలం పూర్తి అయినందున కాంగ్రెస్ పార్టీ నాయకులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో కేక్ ని కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ... ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇప్పటికే కోట్లాది రూపాయలు తీసుకువచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం, అంతర్గత మొరుగు కాలువల నిర్మాణం, చేపట్టి నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుండి ప్రత్యేక పైప్లైన్ నిర్మాణం చేపట్టేందుకు ఇప్పటికే పనులు ప్రారంభించామని తెలిపారు. ఎన్నికలకు ముందు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటానని అన్నారు. నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు రోడ్డు మార్గాలను చేపడుతున్నట్లు వివరించారు. అనేక గ్రామాలలో గల వాగులపై వంతెనలు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలోని చెరువులను జలయజ్ఞంలో భాగంగా గోదావరి నది జనాలను తీసుకువచ్చి నింపేందుకు తీసుకున్న చర్యలు దాదాపు పూర్తి కావస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాటినుండి నేటి వరకు ప్రజల మధ్యలో ఉంటూ, వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ, ప్రజల దీవెనలతో ముందుకు సాగుతున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరైనది కాదని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం, పాత్రికేయ వృత్తిలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.ఈ ప్రజా ప్రభుత్వంలో స్వేచ్ఛ సంక్షేమ వికాసం ఉందని తెలిపారు.మహాలక్ష్మీ పథకం ద్వారా ఆలేరు నియోజకవర్గంలో 37 వేల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా అందాయి.రూ.3.5 కోట్లకు పైగా లబ్ది పొందారన్నారు.ఉచిత బస్సు పథకం ద్వారా యాదగిరిగుట్ట డిపో నుండి 83 లక్షల మంది మహిళలు ప్రయాణించి రూ.36 కోట్లలకు పైగా లబ్ధి పొందారన్నారు.గృహ జ్యోతి ద్వారా ఉచిత కరెంటుతో ఆలేరు నియోజకవర్గంలో 54 వేల కుటుంబాలు సబ్సిడీ ద్వారా రూ.12 కోట్ల కు పైగా లబ్ధి పొందారన్నారు.రైతు రుణమాఫీ ఆలేరు నియోజకవర్గంలో రుణమాఫీ ద్వారా 29.420 వేల మంది రైతులు రూ.236 కోట్లు లబ్ది పొందారన్నారు.ఇందిరమ్మ ఇల్లు మొదటి విడుతలో భాగంగా ఆలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.యువ వికాసం ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ప్రజా ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు.చేయూత రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా అందిస్తున్నారని,ఆలేరు నియోజకవర్గంలో 7 సబ్ స్టేషన్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి, భూసేకరణ పూర్తి చేయడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,130 మంది పేదల వైద్యానికి రూ.7.50కోట్ల చెక్కులు అందించడం జరిగిందన్నారు.ముందుస్తు వైద్య చికిత్స కోసం 800 మంది లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా రూ.100 కోట్ల నిధులతో బీటీ రోడ్లు, రూ.20 కోట్ల నిధులతో సీసీ రోడ్లు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించడం జరిగింది.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా రూ.10 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాల్స్, అంగన్వాడి గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపనలు చేసి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.నూతనంగా ఏర్పడిన మోట కొండూరు మండలంలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తారన్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు రూ.210 కోట్ల తో పైప్ లైన్లకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీరు సౌకర్యార్థం 25 పైగా వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధిలో డార్మిటరి హాల్ (సుమారు 800 నుండి 1000 మంది పడుకోనే విధంగా ఏర్పాటు చేయనున్నట్లు.ఆటోలు పునఃరుద్ధరణ (కొండ క్రింది నుండి కొండపైకి నడుపుటకు అనుమతి)ఆఖండ దీపారాధన మరియు కొబ్బరికాయులు కొట్టు ప్రాంగణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.శ్రీ స్వామి వారి విమాన గోపురంనకు బంగారు తాపడం పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు. యాదగిరిగుట్ట మండలం వాసులకు వారానికి రెండుసార్లు గర్భ గుడి దర్శనం కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీడియా ప్రతినిధులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో మీడియా ప్రతినిధుల కోసం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా యాదగిరిగుట్టలో మెగా హెల్త్ క్యాంప్ ని నిర్వహిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మాజీ ఎంపీపీ గంధమాల అశోక్, ఆత్మకూరు మాజీ ఎంపీపీ బండ మంగమ్మ, యాదగిరిగుట్ట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్, ఆత్మకూరు మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

*భువనగిరి రూరల్ డిసెంబర్ 8 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,స్థానిక శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,డి సి పి రాజేష్ చంద్ర,సంగీత నాటక అకాడమీ చైర్మన్ పర్సన్ అలేఖ్య పుంజల జ్యోతి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అలేఖ్య పున్నజల బృన్నద మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు సౌకర్యం, గృహ లక్ష్మి, రుణ మాఫీ, వంటి వాటి పై నాటక ప్రదర్శన చేసారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరంగా ఏడాది పాలనలో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను వివరించారు.

రాచకొండ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నేరాల నియంత్రణకై జిల్లాలో



అన్ని గ్రామాలలో, పట్టాణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 13 వేల 841 సి.సి కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్నీ ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన ఉండే విధంగా పలు ప్రదర్శనలు, వాటి వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి కళ్లకు కట్టినట్టు చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జడ్పీ సి ఈ ఓ శోభా రాణి, భువనగిరి మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు, ఆలేరు మార్కెట్ చైర్మన్ ఐనల చేతన్య మహేందర్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా అడిషనల్ డిసిపీ లక్ష్మి నారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఫైర్ అధికారి మధు సూదన్ రావు,మధుకర్, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి దామోదర్ సింగ్, గౌతమ్ కుమార్ ప్రభుత్వ శాఖల అధికారులు, నాయకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

సూర్యాపేట జిల్లా : సూర్యాపేట, సూర్యాపేట టౌన్,
సూర్యాపేట రూరల్,
అనంతగిరి, పెన్‌పహాడ్, అర్వపల్లి, ఆత్మకూర్(ఎస్)

వార్త

సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364